RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.

సంపుటి: 16 | సంచిక : 59 | బుధవారం 17. 6. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | వెల: 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటి బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

## తెలంగాణ అభివృద్ధిపై మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదు



- కేంద్ర బొగ్గు గనులు శాఖ మంత్రి కిషన్‌రెడ్డి
- దేశవ్యాప్తంగా మిగతా మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు నిధులు
- తెలంగాణ అభివృద్ధి పట్ల మాకు చిత్తశుద్ధి ఉంది.
- గతంలో మెట్రో ఫేజ్-1కు కేంద్రం రూ.1,250 కోట్లు మంజూరు
- రాష్ట్ర అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేశాం.. ఇప్పుడూ పనిచేస్తాం.

## నరహరి ఇంట్లో రూ.1.54కోట్లు, కేజీ బంగారం



- ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి ఇంట్లో ఏసీబీ సోదాలు
- కార్యాలయం, బంధువుల ఇళ్లతో పాటు 11 ప్రాంతాల్లో అధికారులు ఏకకాలంలో సోదాలు
- ఏసీబీ దాడుల్లో ఇంత భారీగా నగదు ఎప్పుడూ దొరకలేదు
- లాకర్లు తెరిచేందుకు బ్యాంక్ అధికారులకు లేఖ రాశాం



యాప్‌లో యూరియా బుకింగ్.. రైతువేదికల్లో పంపిణీ

## రైతులకు విత్తనం నుంచి ధాన్యం కొనుగోలు వరకు

# సమగ్ర ప్రణాళిక అమలు చేయాలి

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి
- ప్రతి రైతు, ప్రతి పంటపై వ్యవసాయ శాఖకు పూర్తి సమాచారం ఉండాలి
- వచ్చే సీజన్ నుంచే కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- రైతు వేదికలను సేవా కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

హైదరాబాద్ తెలంగాణ వాణి)
రైతులకు విత్తనాల సరఫరా నుంచి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతులు, పంటల వివరాలు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖకు పూర్తి సమాచారం ఉండాలని స్పష్టం చేశారు. వర్షాలు, వ్యవసాయ సీజన్, తీసుకోవాల్సిన చర్యలపై ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లలో ఇప్పటివరకు ఎదురైన అనుభవాలు, రైతులు ఇబ్బంది పడకుండా చేపట్టాల్సిన చర్యలపై రైతు కమిషన్, వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ నిపుణులు ఇచ్చిన సూచనలపై సమావేశంలో చర్చించారు. వచ్చే సీజన్ నుంచే కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ఇప్పటి నుంచే ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో పని చేసే ఈ కమిటీలో వ్యవసాయ శాఖ డైరెక్టర్, పౌర సరఫరాల శాఖ ఎండీ, ప్రణాళికా విభాగం కార్యదర్శి సభ్యులుగా ఉంటారని తెలిపారు.



## విద్యాశాఖ కమిషనరేట్ ఎదుట ఏబీవీపీ భారీ ఆందోళన

- కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై నిరసన
- విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో అక్కడికి రావడంతో ఉద్రిక్త వాతావరణం
- ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్
- అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

## సింగరేణి మీ ఆడబిడ్డగా అడుగుతున్నా’



- శ్రీరాంపూర్ మైన్ సందర్శనలో కవిత భావోద్వేగ పిలుపు!
- టీఆర్ఎస్ పార్టీతో మీ ముందుకు వచ్చిన నన్ను ఆశీర్వదించండి
- లా శ్రీరాంపూర్ సింగరేణి ఆర్కే 7 మైన్ ను సందర్శన
- కార్మిక మహిళా సూపర్వైజర్లతో, అధికారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు
- ఆర్కే 7 గని ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కవిత, టీఆర్ఎస్ శ్రేణులు, కార్మికసంఘం నాయకులను పోలీసులు



## సర్ ప్రక్రియ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకం

- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్‌ఏలు), ముఖ్య కార్యకర్తల సమావేశం

## జర్నలిస్టుల బస్ పాసుల గడువు పొడగింపు

- వర్కింగ్ జర్నలిస్టులకు రవాణా సదుపాయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు
- తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కీలక నిర్ణయం
- 2026-2028 సంవత్సరాలకు సంబంధించిన అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ
- ఈ నెల 17 నుంచి 2028 ఏప్రిల్ 30 వరకు పాసులు మంజూరు చేయాలని ఆ లేఖ
- ఊరటనిస్తూ, ఈ నెల 30 వరకు గడువు

## బీఆర్ఎస్‌లో ‘మావోయిస్టు’ భావజాల నేతలున్నారు



- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం
- సర్ ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కావాలనే రాజకీయం చేస్తున్నారు.
- అక్రమంగా ఉన్న ఓట్లను అధికారులు తొలగిస్తే అందులో తప్పేముంది
- ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని అడ్డుపెట్టుకుని ముస్లిం సామాజిక వర్గంలో కాంగ్రెస్ పార్టీ లేనిపోని భయాలు కలిగిస్తుంది

## వడ్లు కొనే తెలివి లేదు బీఆర్ఎస్‌ను మొలకెత్తనివ్వవా?.



- దేవుని సాక్షిగా రుణమాఫీ ఎగవేత
- రేవంత్ రెడ్డి పాలనలో స్కీములు లేవు, అన్నీ స్కాములే
- పెంచుడు, దంచుడు, కమిషన్లు కొట్టుడు
- కొత్త డీజీపీ సీవీ ఆనంద్ పోలీస్ శాఖలో 19,000 ఖాళీలు ఉన్నాయని చెప్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కేవలం 5,000 ఉద్యోగాలకే నోటిఫికేషన్ ఇస్తా అంటున్నారు



## నీట్ లీకేజ్.. టెలిగ్రామ్ యాప్‌ను బ్లాక్ చేసిన కేంద్రం

తప్పుడు ప్రచారం వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు

## ఔటసోర్సింగ్ ఉద్యోగుస్తుల జీతాలు చెలించాలని ధర్నా






**ఉట్నూర్ జూన్ :17 (తెలంగాణ వాణి )**
జిల్లా అధ్యక్షులు ఆత్రం భాను ప్రసాద్ ఆధ్వర్యంలో నోటీసు ఇవ్వవడం జరిగింది మాకు గత 3 నెలల నుండి జీతాలు పెండింగ్ లో ఉన్నాయి ఏజెన్సీ వేవస్థ ను రద్దు చేసి నేరుగా జీతాలు వేయాలి ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ మహేష్ రెడ్డి, జిల్లా గౌరవఅధ్యక్షులు కోలా శ్రీనివాస్,జిల్లా ఉప అధ్యక్షులు లేతు, రంజిత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా పెల్లి వెంకటేశ్వర్లు, సహ కార్యదర్శి యశోద, వీణ అర్జినేషన్ సెక్రటరీ అరుణ్, సాబీర్ మరియు నర్సింగ్ ఆఫీసర్ సుజాత, చంద్రకళ, ఎల్ టీ.సూర్య ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాల సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి

**48 గంటల్లో నిధుల మంజూరు చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ**





**నిర్మల్ - కుంటాల: జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని ఆదర్శ పాఠశాలను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మంగళవారం పరిశీలించారు. పాఠశాలలో డ్రైనేజీ,విద్యుత్ వ్యవస్థల లోపాల కారణంగా ఎదురవుతున్న సమస్యలను ప్రిన్సిపాల్ రాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాఠశాల ఆవరణలో గంటకు పైగా పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులను పిలిపి ంచి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా ్లడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను 48 గంటల్లో మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం కుంటాల సర్పంచ్ గజేందర్,మాజీ ఎంపీపీ గజ్జరాం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయనున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. దౌనెల్లిలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని దౌనెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ప్రారంభించారు.గ్రామానికి చెందిన షేక్ సుగురా భాను నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ వెబ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్

**ఎల్లారెడ్డి రైతుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే**




**ఎల్లారెడ్డి, జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, ఐఏఎస్ మరియు ఉన్నతాధికారులతో నిర్వహించిన వెబ్ కాన్ఫరెన్స్‌లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఖరీఫ్ సాగు సీజన్ నేపథ్యంలో యూరియా ఎరువుల సరఫరా, ఎరువుల లభ్యత, చిన్న మరియు సన్నకారు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ ఇన్‌పుట్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులందరికీ చేరేలా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ అధికారులను కోరగా, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు హామీ ఇచ్చారు. ఈ వెబ్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ఏర్పాట్లు, ఎరువుల లభ్యత, వ్యవసాయ పరిస్థితులు, రైతులకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై సమీక్ష

**రామకృష్ణాపూర్, జూన్ 16 (తెలంగాణ వాణి):**



క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి,రామకృష్ణపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరిశుభ్రత, తాగునీటి సమస్య, బోర్‌వెల్ మరమ్మతులు, పిచ్చి మొక్కల తొలగింపు, ఫెన్సింగ్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ అధికారులు స్థానిక కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయికై రాత్రి సమయాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి

- **రాత్రి, పగలు బీట్ వ్యవస్థ పటిష్టంగా జరగాలి**
- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .**




**ఆదిలాబాద్, జూన్ : 16 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
జిల్లా వ్యాప్తంగా రాత్రి మరియు పగలు గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాలను జరగకుండా పటిష్టమైన బీట్ వ్యవస్థను నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగింది. నెల రోజులలో నమోదైన కేసుల వివరాలను వాటి స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకుని సంబంధిత సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యక లాపాలు, గంజాయి, మాదకద్రవ్యాలు లేకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలం దృష్ట్యా ఎలాంటి అత్యవసర సమయంలోనైనా స్పందించే విధంగా డిడిఆర్ఎఫ్ బృందం అందుబాటులో ఉండాలని, మండలంలో ఎస్ఐ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటూ అప్రమత్తమై ఉండాలని సూచించారు. సిబ్బంది విధులలో క్రమశిక్షణను పాటించాలని, విధులలో అనవసరంగా గైర్హాజరైన సిబ్బంది పట్ల శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయాలలో ప్రత్యేకంగా బస్సులలో గంజాయి తనిఖీలు నార్కోటిక్ జాగిలం ద్వారా జరగాలని సూచించారు. రౌడీ షీటర్లను సస్పెక్ట్ షీటర్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా పరిరక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్లో 5ఎస్ విధానాన్ని అమలు చేసి, వర్టికల్ విధానంతో స్టేషన్ నిర్వహణ చేపట్టాలని తెలిపారు. సిసిటిఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు నవీకరణ జరుగుతూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. సోషల్ మీడియా పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు శాంతిభద్రతల సమస్యలు తలెత్తే ఇలా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని బాధితులకు న్యాయం జరిగేలా దర్యాప్తు కొనసాగించాలని, దర్యాప్తు వేగవంతంగా జరగాలని, నిందితులకు శిక్షపడేలా చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ పి మౌనిక , ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే , ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, డిసిఆర్బి, ఐటి కోర్, ఎస్ఐబి, కమ్యూనికేషన్, ఫింగర్‌ప్రింట్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ సర్కిల్‌లో ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి పర్యటన

**వర్షాల వల్ల దెబ్బతిన్న విద్యుత్ లైన్ల పరిశీలన**

**అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు చర్యలు**



**నిర్మల్, జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ మంగళవారం నిర్మల్ సర్కిల్‌లో పర్యటించి, ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా దెబ్బతిన్న విద్యుత్ లైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కడెం సెక్షన్ పరిధిలోని లింగాపూర్, ఖానాపూర్ సెక్షన్ పరిధిలోని మాస్కాపూర్ గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. వర్షాకాలంలో చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లపై పడటం వల్ల ఏర్పడే అంతరాయాలను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 33/11 కేవీ కడెం విద్యుత్ ఉపకేంద్రాన్ని సందర్శించి, ఉపకేంద్ర పనితీరు, నిర్వహణ విధానాలు, వినియోగదారులకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు సమగ్ర ప్రణాళికతో పనిచేయాలని సూచించిన సీఎండీ, కడెం, పెంబి అటవీ ప్రాంతాల గుండా వెళ్తున్న 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్లపై కవర్డ్ కండక్టర్ల ఏర్పాటు చేపట్టాలని ఆదేశించారు. దీంతో వర్షాకాలంలో చెట్ల కొమ్మలు పడినా విద్యుత్ అంతరాయాలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. కడెం, పెంబి, దస్తురాబాద్ ప్రాంతాల్లోని 33 కేవీ సబ్‌స్టేషన్లకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, దీంతో లైన్లు దెబ్బతిన్నా వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ అందించవచ్చని పేర్కొన్నారు. తాళ్లపేటలో కొత్త 132 కేవీ సబ్‌స్టేషన్ మంజూరైందని, నిర్మల్ 220 కేవీ సబ్‌స్టేషన్ నుంచి ఖానాపూర్‌కు వెళ్లే 132 కేవీ లైన్‌ను డబుల్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఓ అండ్ ఎం సిబ్బందితో భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేకంగా చర్చించిన సీఎండీ, నిర్వహణ పనుల సమయంలో వ్యక్తిగత రక్షణ పరికరాలు (గ్లౌజు) తప్పనిసరిగా వినియోగించాలని ఆదేశించారు. "భద్రతే మొదటి కర్తవ్యం" అనే స్ఫూర్తితో ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో నిర్మల్ ఎస్ఈ రాథోడ్ సుభాష్, డీఈ నాగరాజు, డీఈ భాస్కర్, ఏడీఈ శ్రీనివాస్, ఏఈలు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజ కొన్నాం: బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్, జూన్ : 16 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గింజ కొన్నాం.. రైతుల ప్రయోజనాల కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతు బిడ్డగా రైతులు ఎదుర్కొనే సమస్యలు తనకు బాగా తెలుసని పేర్కొన్న ఆయన, గతంలో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ సీజన్‌లో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో 7,680 మంది రైతుల నుంచి 2,23,675 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి సుమారు 83 కోట్ల రూపాయల చెల్లింపులు రెండు రోజుల అనంతరం రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వెల్లడించారు.శనగల కొనుగోలుకు సంబంధించిన చెల్లింపులు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు.త్వరలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి రైతుల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలుగా సహకరిస్తూ, వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అన్ని విధాలుగా సహకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా కి నా తరుపున, రైతుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.అదేవిదంగా సెక్యూరిటీ పరంగా సహకరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ట్రాన్స్పోర్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.కొనుగోళ్ళ విషయంలో తన వెన్నంటి వున్నా మార్ఫెడ్ డిఎం మహేష్, జిల్లా మార్కెట్ అధికారి గజానంద్,మార్కెట్ కమిటీ అధికారులకు, మార్కెట్ కమిటీ సభ్యులకు, సొసైటీ చైర్మన్ లకు సీఈఓ లకు, హమాలీలను సమకూర్చిన ముఖద్దంలు హైమద్, మనోజ్ లకు, ట్రాన్స్పోర్ట్ మరియు , లారీ యజమానులకు శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జొన్నల కొనుగోళ్ళ విషయంలో నాకు సహకరించిన రైతులు రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా సహకరించాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు తాటి అశోక్, మూదెల పోశెట్టి, నాయకులు రేండ్ల రాజన్న, మోసిన్, అట్ల గోవర్ధన్ రెడ్డి, అలీం, శుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్ట్ కల సాకారం దిశగా అడుగులు

- **భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తాం:**
- **ఎంపీ, ఎమ్మెల్యే, ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష**
- **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, జూన్ : 16 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ఆదిలాబాద్ జాయింట్ యూజర్ (డిఫెన్స్-సివిల్) ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో చేపడతామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, బెంగళూరుకు చెందిన ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు, రాష్ట్ర సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డితో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన, మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి, రన్‌వే విస్తరణతో పాటు సాంకేతిక అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చర్యలను వేగవంతం చేశామన్నారు. ఇప్పటికే 700 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని, అదనంగా డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎయిర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) కోసం 1,500 ఎకరాలు, సివిల్ ఏవియేషన్ రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను కేటాయించేందుకు ప్రాథమిక ఆమోదం లభించిందని వివరించారు. జియో కోఆర్డినేట్ల ఆధారంగా భూసేకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేసిన కలెక్టర్, సీఎంఓ కార్యాలయం, ప్రజాప్రతినిధుల సూచనల మేరకు త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసి రక్షణ శాఖ, ఎయిర్‌పోర్ట్ అథారిటీకి భూములను అప్పగిస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు సివిల్ ఏవియేషన్‌తో పాటు డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావడం ప్రజలకు ఒక చారిత్రాత్మక అవకాశమని పేర్కొన్నారు.

**ఢిల్లీ స్థాయిలో ఇప్పటికే చర్చలు: ఎంపీ గోడం నగేష్**
ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన లొకేషన్ల పరిశీలన విజయవంతంగా పూర్తయిందని ఎంపీ గోడం నగేష్ తెలిపారు. గత మార్చిలో ఢిల్లీలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డిలతో ఈ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించామని, మే 15న కేంద్ర ఉన్నతస్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా నిర్వహించిందని గుర్తుచేశారు. రక్షణ శాఖ కోరిన 1,500 ఎకరాల భూమి సేకరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లా అధికారులతో కలిసి మ్యాప్‌ల ఆధారంగా మైక్రో లెవెల్ సమీక్ష నిర్వహించామని, ప్రాజెక్టు వేగవంతానికి నేటి సమావేశం కీలక ముందడుగు అని పేర్కొన్నారు.

**దశాబ్దాల కల నెరవేరబోతోంది: ఎమ్మెల్యే పాయల శంకర్**
జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై నేటి సమావేశంతో స్పష్టత వచ్చిందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. విమానాశ్రయ నిర్మాణానికి మొత్తం 1,840 ఎకరాలు అవసరమవుతాయని, ఇందులో 1,500 ఎకరాలను రక్షణ శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. ఇప్పటికే 360 ఎకరాలు రక్షణ శాఖ పరిధిలో ఉండగా, రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను సేకరించాల్సి ఉందన్నారు.
గతంలో జారీ చేసిన 700 ఎకరాల జీవో ప్రకారం పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన 800 ఎకరాల అనుమతుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని చెప్పారు. తదుపరి విధానపరమైన నిర్ణయాల కోసం త్వరలో ఎంపీ నేతృత్వంలో ఢిల్లీలో ఉమ్మడి సమావేశం జరగనుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్‌లతో చర్చలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో ఆదిలాబాద్ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోందని, జిల్లా అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుచుకోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సమావేశం, క్షేత్రస్థాయి పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్. రాజేశ్వర్, ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు జేపీ సబర్వాల్, ఎస్.జి. హెడ్గే, ఎస్.కె. రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, తహశీల్దార్లు శ్రీనివాస్, గోవింద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి యజ్ఞంతో ఘనంగా పాఠశాల ప్రారంభం

**నిర్మల్ - భైంసా: జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని గుజిరిగల్లిలో ఉన్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో నూతన విద్యా సంవత్సర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని గాయత్రి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణను విద్యార్థులు పండుగ వాతావరణాన్ని తలపించేలా అందంగా అలంకరించారు. సాంప్రదాయబద్ధంగా పూలు చల్లుతూ చిన్నారులకు ఘన స్వాగతం పలికారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులను ఆచార్యులు, పాఠశాల కమిటీ సభ్యులు ఆత్మీయంగా ఆహ్వాని ంచారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్ కిషన్,పాఠశాల సమితి అధ్యక్షుడు శివకుమార్ బచ్చువార్, సహకా ర్యదర్శి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తోట రాము, పేరుగు నవీన్ పాల్గొని నూతన విద్యార్థులకు అక్షరా భ్యాసం నిర్వహించారు. అనంతరం ఆటపాటలతో చిన్నారులను ఉత్సాహపరిచి, ప్రసాదం అందజేసి విద్యా సంవ త్సరానికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఆచార్యులు,కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూలై 15 వరకు జర్నలిస్టుల అక్రెడిటేషన్ల గడువు పొడిగింపు

రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూలై 15 వరకు పొడిగిస్తూ తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో-252, దాని సవరణ జీవో-103ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మంగళవారం విచారణ జరిపిన హైకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్‌తో పాటు మరికొందరు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. కేసు విచారణ పూర్తయ్యే వరకు అక్రిడిటేషన్‌కు సంబంధి ంచిన సౌకర్యాలను కొనసాగించాలని పిటిషనర్లు కోరగా.. వారి తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వ తరఫున స్పెషల్ అడ్వకేట్ జనరల్ ప్రభుత్వ వైఖరిని కోర్టుకు వివరించారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

### బిసి యువజన సంఘం నియోజకవర్గం అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్



**చౌటుప్పల్, జూన్ 16 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
రాష్ట్రంలో ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై లక్షల రూపాయల ఫీజుల భారం మోపడం అత్యంత బాధాకరమని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి మరియు బీసీ కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆశపడుతున్న తరుణంలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్య అనేది ప్రతి విద్యార్థికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని వ్యాపారంగా మార్చి లాభాపేక్షతో వ్యవహరించడం సమాజానికి మంచిది కాదన్నారు. ఇటీవల విద్యాసంస్థల ఫీజుల నియంత్రణపై బీసీ యువజన సంఘం రాష్ట్ర నాయకత్వం చేపడుతున్న పోరాటం అభినందనీయమని పేర్కొన్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల ఫీజు నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అదనపు ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, రవాణా, ఇతర సేవల పేరుతో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్న వ్యవహారాలను అరికట్టేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విద్యాసంస్థలను ప్రభుత్వం ఉపేక్షించకూడదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు పేద విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీసీ యువజన సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని, అవసరమైతే ఉద్యమ కార్యాచరణ కూడా చేపడతామని హెచ్చరించారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# పడకేసిన పారిశుద్ధ్యం అభివృద్ధికి నోచుకోని పైడి గుమ్మల్ గ్రామం





**జహీరాబాద్/కోహిర్:జూన్ 16(తెలంగాణ వాణి ప్రతినిధి)**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల పరిధిలోని పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జిల్లెల శివకుమార్ మాట్లాడుతూ పైడిగుమ్మల్ గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది ఎక్కడ వేసిన గొంగడీ అక్కడే అన్నట్టు ఉంది సర్పంచ్ ఎలక్షన్లు జరిగి నెలలు కావస్తున్న గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు నోచుకోక పోవడం తో ప్రజలు బిత్తర పోతున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ప్రతి నెల పంచాయతీ అకౌంట్లో జమవుతున్న వాటిని సరైన పద్ధతిలో ఖర్చు పెట్టకపోగా మా గ్రామంలో అభివృద్ధి కుంటు పట్టినట్టుగానే ఉంది. అంతకుముందు స్పెషల్ ఆఫీసర్ పాలన జరుగుతున్న సమయంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని గ్రామం.సర్పంచ్ ఎన్నికలు జరిగి నెలలు కావస్తున్న అభివృద్ధి పనులు జరగడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కోహిర్ మండల అధ్యక్షుడు కె రాజు మాట్లాడుతూ పైడిగుమ్మల్ గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ సభలో ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం తప్ప అభివృద్ధి కొరకు ఏమాత్రం ఆలోచన లేనట్టుగానే ప్రవర్తిస్తున్నారు. వారు పారిశుధ్యం పై ప్రశ్నిస్తూ గ్రామంలోని స్కూల్ నుండి ఓన్నపురం స్వామిదాస్ ఇంటి వరకు సైడ్రన్ లేకపోవడంతో అక్కడ నీళ్ళు నిలవడంతో చెత్తాచెదారం తో నిండిపోయి ఈగలు దోమలతో ఎక్కువై అక్కడ సమీపలో ఉన్న ప్రజల ఇంట్లోకి దోమలు ప్రవేశించి ప్రజలను కుట్టడం వల్లన రోగాల భారిన పడుతున్నారు. ఈప్పటికే స్కూల్ ప్రారంభం కాగా అటుగా పోయే దారిలో నీరు నిల్వడం తో దుర్వాదనా వెదజళ్ళుతుంది స్కూల్ కు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.వెంటనే ఉన్నత అధికారులు స్పందించి పైడిగుమ్మల్ గ్రామ అభివృద్ధి కి తోడ్పడాలని వారు అన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అవగాహన సదస్సు

**-బీఎల్‌వోలు ఇంటింటి సర్వేతో 100 శాతం పూర్తి**

**చేయాలి:గడియారం శ్రీహరి**



**మంచిర్యాల, జూన్ 16 (తెలంగాణ వాణి):**
మంచిర్యాల ప్రత్యక్షత:- మండల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. మండల తహసిల్దార్ రఫత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నాయబ్ తహసిల్దార్ గడియారం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమగ్రంగా చేపట్టాలని సూచించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో ప్రతి బీఎల్‌వో ఇంటింటికి వెళ్లి వివరాలను సేకరించి, 100 శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు. మండల పరిధిలో పనిచేస్తున్న బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు, సూపర్వైజర్లకు ప్రత్యేక సవరణ ప్రక్రియ, సమాచార సేకరణ విధానం, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సీనియర్ సహాయకుడు సంజీవ్, మండల గిర్దావర్లు శిరీష, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు, జీపీఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

### రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

ఈ నెల 20న నిర్వహించనున్న రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ ఆదాలత్ సంబందించి వరంగల్ కమిషనరేట్ పోలీసులు రూపొందించిన వాల్ పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 20 న రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన కేసులు, ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్, దామెర ఎస్.ఐ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను బోధించాలి:

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా






**నిర్మల్, జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మందుల గది, ఇంజక్షన్ గది, ఓపీ, ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ విభాగాలు, వార్డులను పరిశీలించి రిజిస్టర్ల నిర్వహణను తనిఖీ చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం కేజీబీవీ వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. తదుపరి మోతక్‌పల్లి గ్రామంలోని సుద్దవాగు ఇసుక రీచ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఇసుక అక్రమ రవాణాపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అరికట్టాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను జప్తు చేయాలని సూచించారు. కేవలం "మన ఇసుక వాహనం" యాప్ ద్వారానే ఇసుక విక్రయాలు జరగాలని పేర్కొన్న కలెక్టర్, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డీఈవో భోజన్న, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, వైద్యాధికారి ప్రమోద్ చంద్రారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- **గాంధీ ఆసుపత్రిలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి**
- **రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత**



**ధర్మారం, జూన్ 16 (తెలంగాణ వాణి):**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషన్ కట్ట అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. నంది మేడారం గ్రామంలో విద్యుత్ మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న సమయంలో కట్ట అశోక్ విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. మొదట ఆయనను కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. అశోక్ మృతి వార్త తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం గాంధీ ఆసుపత్రికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
మంత్రి మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై విచారణ జరిపించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నంది మేడారం గ్రామ సర్పంచ్ వీర్‌పాల్‌తో పాటు ధర్మారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ వార్తను పత్రికా శైలిలో క్లుప్తంగా, సమతుల్యంగా ఇలా రాయవచ్చు

- **దేవరకొండలో బీఆర్ఎస్ జోరు**
- **బూత్ స్థాయి ఏజెంట్లకు దిశానిర్దేశం చేసిన పార్టీ నేతలు**





**దేవరకొండ, జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి ఏజెంట్ల (ఎస్ఐఆర్) శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.సభలో మాట్లాడిన నాయకులు రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. రైతులు, నిరుద్యోగులు, సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో జరగడం లేదని పేర్కొన్నారు. అలాగే దేవరకొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు బలంగా ఉందని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి భవిష్యత్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్యసమాజ్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా యజ్ఞసహిత యోగా కార్యక్రమం



**ఎల్లారెడ్డి, జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యజ్ఞసహిత యోగా కార్యక్రమం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక గురూజీ శ్రీ నాగరాజు గౌడ్, ఆర్యసమాజ్ పెద్దలు శ్రీ అన్నం దయానందం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా యజ్ఞం, యోగా కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన కల్పించారు. గత రెండేళ్లుగా నిరంతరంగా యజ్ఞసహిత యోగా కార్యక్రమాలను నిర్వహిస్తూ సేవలందిస్తున్న మూడ దుర్గయ్య, రవీందర్, గూడ రామకృష్ణలను ప్రత్యేకంగా సన్మానించారు. పతంజలి యోగా సంస్థ పెద్దలు డాక్టర్ మారుతీరావు, శ్రీ నరసింహారావు దంపతులు, శ్రీమతి రమాదేవి, నామ శ్రీకాంత్ అడ్వకేట్, జాడే సూర్యప్రకాశ్, గోస్కే బాలకిషన్, భాస్కర్, కృష్ణంరాజు, కృష్ణ టీచర్, ఆకుల వెంకట్ తదితరులు పాల్గొని సన్మానితులను అభినందించారు. యోగా, యజ్ఞం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగా సాధనను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని వక్తలు సూచించారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ సభ్యులు, యోగా సాధకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# "అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకం" -- డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



**కొమురవెల్లి.జూన్.16(తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రాంసాగర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఇటీవల ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాం సాగర్ గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యాలక్ష్మి మల్లారెడ్డి మరియు విగ్రహ దాత కొండు నర్సింహులు హాజరై డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నంతరం మంగళవారం రోజున జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాంసాగర్ గ్రామానికి విచ్చేసి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, అంబేద్కర్ సంఘం సభ్యులు జనగామ ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ భారతదేశ ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన మహనీయుడని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం వంటి విలువలను సమాజంలో నెలకొల్పేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, యువత విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో రాం సాగర్ గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యాలక్ష్మి మల్లా రెడ్డి , ఉప సర్పంచ్ ఏసీ రెడ్డి మల్లారెడ్డి, నాయకులు అక్కేనపల్లి నరేందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, యాదవ రెడ్డి, నర్సింహా రెడ్డి, దాసరి శీను, చింతల కరుణాకర్, గుజ్జు రాజయ్య, మరియు మండల నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డా. బి.ఆర్. అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు మైపాల్, గుజ్జు నర్సింహులు, మాజీ ఉప సర్పంచ్ నీరటి నర్సింహులు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# కంప్యూటర్ శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగు

### మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్.




**జగిత్యాల:జూన్ 16(తెలంగాణ వాణి ప్రతినిధి)**
కంప్యూటర్ శిక్షణతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి - శ్రీనివాస్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మంగళవారం వాల్మీకి ఆవాసంలో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం గత 32 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఉచితంగా వసతి, భోజనం, విద్యా సౌకర్యాలను అందిస్తూ గొప్ప సేవ చేస్తోందన్నారు. చదువుతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, మంచి నడవడి, దేశభక్తి, నైతిక విలువలను పెంపొందించడం హర్షనీయమన్నారు. గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధాన వక్త గా విచ్చేసిన తపస్ రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అనుబంధ సేవా భారతి ద్వారా దేశంలో సుమారు 1,75,000 సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.యువత సమాజంలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త కోటగిరి సంజయ్,సంతోశ్, కౌన్సిలర్ ప్రశాంత రావు,సేవా భారతి జిల్లా అధ్యక్షులు ఎస్పి సుబ్రహ్మణ్యం, ఆవాస కార్యదర్శి మదన్మోహన్ రావు,ఆవాస కోశాధికారి సిరిపురం శ్రీనివాస్, కైలాసం కమిటీ సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి, చిత్తారి మధుకర్, గౌరిశెట్టి హరీశ్,అశోక్ రావు, డాక్టర్ ధనుంజయ, బొమ్మెర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడీబాట



**రాయికల్: జూన్ 16(తెలంగాణ వాణి):**
జగిత్యాల ప్రాజెక్టులోనీ అల్లిపూర్ సెక్టార్ అల్లీపూర్ గ్రామ పంచాయతీలో అంగన్వాడి సెంటర్లలో సర్పంచ్ ఎంబారి గౌతమి అధ్యక్షతన సి డి పి ఓ జయప్రద ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు మెదడు అభివృద్ధి 85 పర్సెంట్ ఈ దశలోనే జరుగుతుంది. కాబట్టి పిల్లలందరినీ ఆటపాటల ద్వారా స్వేచ్ఛాయుతమైనటువంటి విద్యను అందించాలని గొప్ప సంకల్పంతో నిర్వహించే అంగన్వాడీ కేంద్రంలో నమోదు శాతాన్ని పెంచాలని సిడిపిఓ కోరారు. ప్రభుత్వ పథకాలను, అంగన్వాడీలో సేవలను ఉపయోగించుకోవాలని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారి గౌతమి, ఉప సర్పంచ్ గురు లింగు వినయ్, వార్డ్ మెంబర్స్, సిడిపిఓ జయప్రద, సూపర్వైజర్ రాధ, ఏఎన్ఎం జ్యోతి, ఆయుష్ డాక్టర్ సునీత, సి ఏ సమత, ఆశ వర్కర్ అంగన్వాడీ టీచర్స్ మేఘమాల, రమాదేవి, గంగు, శారద, రజిత తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అతి త్వరలో ముత్తంగిలో అంబేద్కర్ భవన నిర్మాణం

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, జూన్ 16, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
త్వరలో ముత్తంగి గ్రామంలో అంబేద్కర్ భవనాన్ని నిర్మించ బోతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ముత్తంగి గ్రామంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని ఎంక చెరువు సమీపంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలానికి పరిశీలించారు. గ్రామ ప్రజలందరి ఆమోదంతో 200 గజాల స్థలంలో అన్ని వసతులతో భవనాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డిఇ రామారావు, గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, యాదయ్య, మేరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## టీవైజెఎఫ్ విజయం

**జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలంటూ విద్యాశాఖ ఆదేశాలు**

**సంగారెడ్డి/నారాయణఖేడ్, జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీవైజెఎఫ్) నిరంతర కృషి ఫలితంగా సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించే దిశగా కీలక ముందడుగు పడింది. వివిధ జర్నలిస్టు సంఘాల వినతుల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. రోహిణి జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ప్రత్యేక లేఖ జారీ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు సాధ్యమైనంత మేర ఉచిత విద్య అందించాలని పాఠశాలల కరస్పాండెంట్లు, యాజమాన్యాలను కోరారు. జర్నలిస్టు సమాజానికి ప్రోత్సాహకంగా ఈ చర్యలు చేపట్టినట్లు విద్యాశాఖ పేర్కొంది. ఈ సందర్భంగా టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టీవైజెఎఫ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీవైజెఎఫ్ నాయకులు కోరారు. జర్నలిస్టుల కుటుంబాల విద్యా భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.



## కండక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు

**చిగురుమామిడి జూన్ 16 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, చిగురుమామిడి గ్రామానికి చెందిన, కనకయ్య హుస్నాబాద్ డిపోకు చెందిన ఆర్టిసి బస్సు కరీంనగర్ నుండి చిగురుమామిడి మీదుగా హుస్నాబాద్ కు వెళ్లే ప్రభుత్వ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి, చిగురు మామిడి గ్రామంలో దిగినాడు, సదరు ప్రయాణికుడు టికెట్ మీద రాసిన డబ్బులు మర్చిపోయానని, తెలంగాణ వాణి విలేకరితో గోడు విల్లబోసుకున్నాడు. తెలంగాణ వాణి విలేకరి, హుస్నాబాద్ డిపో మేనేజర్ ను, కలిస్తే నీ డబ్బులు నీకు తిరిగి వస్తాయని చెప్పి, హుస్నాబాద్ డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడడంతో , కండక్టర్ తో అతని డబ్బులు ఇప్పిస్తామని చెప్పడంతో, హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు వెళ్లి , డిపో మేనేజర్ ను, సంప్రదించగా కండక్టర్ డ్యూటీ దిగి వచ్చిన వెంటనే నీ డబ్బులు నీకు ఇప్పిస్తామని ,అన్నాడు, బస్సు కండక్టర్ సదర్ ప్రయాణికునికి అతని డబ్బులు ఫోన్ పే చేయడంతో, డిపో మేనేజర్ కు, కండక్టర్ కు, తెలంగాణ వాణి యజమాన్యానికి, కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికుడు కనకయ్య.




## తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా చిన్నం బాలరాజు కురుమ నియామకం

**చౌటుప్పల్, జూన్ 16 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామ ఉప సర్పంచ్ చిన్నం బాలరాజు కురుమ ని తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చిన్నం బాలరాజు కురుమ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, గ్రామ పంచాయతీల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం మరియు ఉప సర్పంచ్‌ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి , రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## గ్రామాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల: జూన్ 16(తెలంగాణ వాణి ప్రతినిధి)**
గ్రామాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో 10 లక్షల నిధులతో మదర్ థెరిసా మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేసి, 15 లక్షల నిధులతో మూడు సిసి రోడ్ల పనులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు 2 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదల అయ్యాయన్నారు. పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యంతో ఆహార భద్రత, బియ్యం అక్రమ రవాణా తగ్గిందని, పేదలకు 200 యూనిట్లకు ఉచిత



కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు మంజూరుతో పేదల ఇంటి కల సాకారం అవుతుందన్నారు. అర్హులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, దుస్తుల పంపిణీ, మహిళలకు ఇందిరా మహిళ శక్తి భవనం నిర్మాణంలో ఉందని, త్వరలోనే ప్రారంభించనున్నట్టుకు పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ సహకారంతో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. 6 కోట్ల తో ఏటిసి కేంద్రం ఏర్పాటుతో యువత కు వృత్తి ఉపాధి అవకాశాలు మెరుగవుతుందని, జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాలలో మహిళలకు వృత్తి విద్యా కోర్సులు ప్రారంభమైయ్యా యన్నారు. డిగ్రీ కళాశాల కు స్వయం ప్రతిపత్తి రావడం జరిగిందని, ధరూర్ గ్రామంలో మరొక మహిళ సంఘం ఏర్పాటుకు కృషి చేస్తా చేస్తామని, రామాలయం పోతారం రహదారికి నిధులు మంజూరు కు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ వార్డు సభ్యులు, మహిళా సంఘ నాయకులు మండల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెదవాఖాన ప్రారంభోత్సవంలో ఇరు వర్గాల పోటాపోటీ నినాదాలు...

**ఎంపీ తీరుని ఖండించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్....**

**రాయికల్: జూన్ 16(తెలంగాణ వాణి):**
రాయికల్ మండల ధర్మాజి పెట్ గ్రామంలో మంగళ వారం రోజున ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభం కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, ఎంపీ అరవింద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే వర్గాల కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేశారు. ఎంపీ అరవింద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో అర్థం కావడం లేదని, ఫ్లెక్సీలకు పెట్టె ఖర్చు అభివృద్ధికి ఉపయోగించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సభా మర్యాద లేకుండా ఎంపీ మధ్యలో వెళ్లడం విడ్డూరంగా ఉంది, ఎంపీ రాక కోసం 2 గంటల పైగా గ్రామస్తుల తో కలిసి వేచి చూశాం, బీజేపీ నాయకులు రెచ్చగొట్టే లా స్లోగన్ లు చేశారు, రాజకీయాల్లో లేకముందే మండలం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన మండలం లో ఒక్కో గ్రామానికి 100 సార్లు వచ్చాను అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీ ఎస్ టి రూపం లో కేంద్రానికి పన్నులు కడితే 100 శాతం లో 41శాతం నిధులు మాత్రమే రాష్ట్రాలకు ఇస్తున్నారు. ఫెడరల్ స్ఫూర్తి అనుగుణంగా రాష్ట్రాలకు కేంద్రం నిధులు మంజూరు చేయాలి. వడ్లు మక్కలు కొనుగోలు లో కేంద్రం విఫలం అని, వేచి



చూసిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల వినతులకు ఎంపీ కనీస పట్టింపు లేదు. ఎమ్మెల్యే పదవి శాశ్వతం కాదు... ప్రజా సేవే ముఖ్యం అవసరం అయితే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటా అని అన్నారు. ఎంపీ అహంకారం తో మాట్లాడుతున్నారు, రాయికల్ కు నిధులు, బోర్న పల్లి జగన్నాద్ పూర్ బ్రిడ్జి నిధులు అడుగుతారని, ప్రజల వినతులు, ప్రశ్నలకు భయపడి మధ్యలో వెళ్లినట్టు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. గ్రామానికి 52 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసమే యాప్ పెట్టడం జరిగింది. కేంద్రం నుండి రావాల్సిన యూరియా కోత విధించడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసమే యాప్ పెట్టడం జరిగింది. భారత దేశ రూపాయి విలువ పతనం, పేద మధ్యతరగతి ఆడబిడ్డలు కొనని విదంగా బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయి. జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖాన లు మంజూరు చేయటం జరిగింది. మీరు ఇతర నియోజకవర్గాల్లో మరియు పోటీ చేసిన కోరుట్ల కు ఎన్ని పల్లె దవాఖాన లు మంజూరు చేశారు. సమాధానం చెప్పాలి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పల్లె దవాఖాన లు మంజూరు కు కృషి చేశా పల్లె దవాఖాన పూర్తికి 2 లక్షలు నిధులు మంజూరు చేస్తా అని అన్నారు. ఎంపీ గారి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చిరంజీవి, ఎమ్మార్వో నాగార్జున, డి ఎం హెచ్ ఓ సుజాత, లైబ్రరీ ఛైర్మెన్ సంగనబట్ల దినేష్, ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, మండల నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రావు, మోర హనుమండ్లు, సంధ్య రాణి, సురేందర్ నాయక్, అచ్యుత రావు, ఏనుగు మల్లారెడ్డి, సర్పంచ్ గంగారెడ్డి, ధర్మాజీపేట నాయకులు హరీష్, వెంకటేష్, రాజ శేఖర్, మాజీ సర్పంచ్ పల్లికొండ గంగరాజు, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ప్రాజెక్టు అసోసియేట్ అవకాశం

**పరిశోధనా ప్రాజెక్టు కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ప్రధాన పరిశోధకురాలు .**

**పటాన్ చెరు, జూన్16, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) వారి అడ్వాన్స్డ్ రీసెర్చ్ గ్రాంట్ (ఏఆర్జీ) పథకం ద్వారా నిధులు సమకూర్చే ఒక ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టు కింద ప్రాజెక్ట్ అసోసియేట్ పదవికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ‘టమాటా మొక్కల వ్యాధి కారకాలను ఎదుర్కోవడానికి నియంత్రిత శిలీంధ్రనాశక పంపిణీ కొరకు ప్రేరక-ప్రతిస్పందన జీవఅనుకరణ సిలికా-చిటోసాన్ నానో వాహకాలు’ అనే శీర్షికతో ఈ పరిశోధన ప్రాజెక్టును చేపడుతున్నా మన్నారు. అధునాతన నానోటెక్నాలజీ ఆధారిత పరిష్కారాల ద్వారా మొక్కల వ్యాధుల నిర్వహణ కోసం వినూత్నమైన, సుస్థిరమైన పద్ధతులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలియజేశారు. ఈ పరిశోధన ప్రాజెక్టు గీతం హైదరాబాదు ప్రాంగణంలో, ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ టి.స్వరూప రాణి, సహ-ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ గౌసియా



బేగం పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, వ్యవసాయ శాస్త్రాలు, బయో కెమిస్ట్రీ, నానోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ లేదా సంబంధిత విభాగాలలో ఎమ్మెస్సీ డిగ్రీ ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. మొక్కల శిలీంధ్ర వ్యాధికారకాల ను నిర్వహించడం, నానోమెటీరియల్ సంశ్లేషణ, లక్షణాల నిర్ధారణ, గ్రీన్ హౌస్ ప్రయోగాలు, మాలిక్యులర్ బయాలజీ టెక్నిక్ లలో అనుభవం ఉన్న దరఖాస్తుదారుల కు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ నియామకం ప్రారంభంలో ఒక ఏడాదికి ఉంటుందని, సంతృప్తికరమైన పనితీరు, ప్రాజెక్టు అవసరాలకు లోబడి, గరిష్టంగా మూడేళ్ల వరకు పొడిగించబడుతుందని స్పష్టీకరించారు. ఎంపికైన అభ్యర్థికి, తొలి ఏడాది నెలకు 30 వేల రూపాయల ఫెలోషిప్ తో పాటు ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) లభిస్తుందన్నారు. సిలికా-చిటోసాన్ ఆధారిత నానో క్యారియర్ల అభివృద్ధి, లక్షణాల నిర్ధారణ, శిలీంధ్రనాశక ఫార్ములేషన్ అధ్యయనాలు, శిలీంధ్రనాశక సామర్థ్య మదింపు, వ్యాధికారక సంబంధిత పరిశోధనలు, వ్యాధి నియంత్రణ వ్యూహాల గ్రీన్ హౌస్ మూల్యాంకనం లో ప్రాజెక్టు అసోసియేట్ చురుకుగా పాల్గొనాల్సి ఉంటుందని వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇటీవలి బయోటా, వారి పరిశోధనా ఆసక్తులు, సంబంధిత అనుభవాన్ని వివరిస్తూ ఒక సంక్షిప్త లేఖతో పాటు విద్యా సర్టిఫికెట్ల నకళ్లను డాక్టర్ స్వరూప రాణి ఈమెయిల్ ర్ఱతీబ-ఙూఖుఏస్త్రఖుఏ.వఎబకు, ఈనెల 22వే తేదీలోగా పంపాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు ఈమెయిల్ ద్వారా తెలియజేసి, ఆన్ లైన్ ఇంటర్వ్యూకు పిలుస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ప్రధాన పరిశోధకురాలిని సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.

## కార్పొరేటర్‌గా మీ సేవలు అమోఘం

**తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌ని సన్మానించిన విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు**

**పటాన్ చెరు, జూన్ 16, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
పటాన్ చెరు కార్పొరేటర్ గా డివిజన్ ప్రజల ఆదరాభిమానాలతో, మన్ననల తో విజయవంతంగా తన పదవీకాలాన్ని పూర్తి చేసిన మెట్టు కుమార్ యాదవ్ ని మంగళవారం పటాన్ చెరు విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా విశ్రాంత సంఘ సభ్యులు మెట్టు కుమార్ యాదవ్ ని శాలువాతో సన్మానించారు. పదవీ కాలంలో ప్రజలకు అందించిన సేవలకు గాను కృతజ్ఞతలు తెలియజేస్తూ ఒక అభినందన పత్రాన్ని అంద





జేశారు. ప్రజా సంక్షేమం కోసం గడచిన అయిదేళ్లు అహర్నిశలు ఆయన చేసిన కృషిని కొనియాడుతూ భవిష్యత్తులో కూడా సమాజ సేవలో ముందుండాలని కోరారు, అలాగే మరోసారి కార్పొరేటర్ గా పటాన్ చెరు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, ఈశ్వరప్ప (అధ్యక్షులు), కే నరసింహులు (కార్యదర్శి), సభ్యులు ఎం తుల్జయ, వి నారాయణ, ఎం సత్యనారాయణ, జి విజయకుమార్, కే లక్ష్మీనారాయణ, జి దుర్గయ్య, సూర్య ప్రకాష్, శివ నాగేష్, సుధాకర్, మోహన్ రెడ్డి, యాదవ్ చారి, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం

**రాజాపేట జూన్: 16(తెలంగాణ వాణి విలేకరి)**
రాజాపేటమండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమాన్ని అంగన్వాడి హెల్పర్స్ అండ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు స్వప్న మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలని ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చేయని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి మాధవి లక్ష్మి ఉందిరా దేవిక భారతి చంద్రకళ ప్రభావతి వసంత సుజాత సోనీ కవిత రజిత తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**

**మంచిర్యాల,జూన్ 16 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న భోజనశాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎ ఈ ను ఆదేశించారు. పాఠశాలలోని తరగతి గదులు, డైనింగ్ హాలు, స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు మాట్లాడారు. భవనానికి వెంటనే పెయింటింగ్ వేయించాలని, ఆర్ ఓ ప్లాంట్ మరమ్మత్తు చేయించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పన దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలకు మంజూరైన బాలికల మూత్రశాలను వెంటనే నిర్మించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బికార్న దాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి గంగామోహన్, మండల పంచాయతీ అధికారి మహేష్, మండల విద్యాధికారి వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ తహసిల్దార్ మృతి




**చిగురు మామిడి జూన్ 16 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలమ్ , నవాబుపేట గ్రామం లోనీ భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు దేవసాని శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి ల,తండ్రి రిటైర్డ్ ఎమ్మార్వో దేవసాని గణపతి రెడ్డి ,అకాల మరణశీ చెందారు వారి పార్టీవ దేహానికి పూల మాల వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు మామిడి. అంజయ్య . ఈ కార్యక్రమంలోస్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి వేణు, బీసీ సెల్ అధ్యక్షులు హనుమాన్ల సత్యనారాయణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శరభద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ పూతర వేణి ఆగయ్య, దోనపాటి కృష్ణారెడ్డి ,దామ శ్రీనివాస్ ,కొక్కిస రవీందర్ గౌడ్ ,పిల్లి శ్రీకాంత్ , పోతరేని రాజయ్య, టిఆర్ఎస్ నాయకులు, వారి కుటుంబ సబ్యలను పరమర్శించారు.

## బీసీ ముస్లిం సన్మాన సభ

**హాజరైన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**




**వనపర్తి : జూన్ 16, (తెలంగాణ వాణి ):**
హైదరాబాదు రవీంద్ర భారతి లో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బీసీ ముస్లిం సన్మాన సభకు వనపర్తి జిల్లా నుండి అతిథిగా హాజరైన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్. రవీంద్ర భారతిలో జరిగిన ఈ సభకు ముఖ్యఅతిథిగా మాజీ డిజిపి పూర్ణచందర్ రావు , తొలివెలుగు రఘు, అమిత్ భాషా , మాజీ ఎమ్మెల్సీ సయ్యద్ భాషా , డా" సతీష్ యాదవ్, శ్రీనివాస్ సాగర్ తదితరులు హాజరై ముస్లిం బీసీ కళాకారులు పాడిన పాటలను, ఆటలను, చూసిన తర్వాత ఉమ్మడి జిల్లాలు అయిన ఖమ్మం, మహబూబ్నగర్, వరంగల్, నల్గొండ, ఆదిలాబాద్, మెదక్, హైదరాబాద్ జిల్లాల నుండి వచ్చిన సర్పంచ్ లను ఘనంగా సన్మానించిన నాయకులు. ఈ కార్యక్రమంలో కొన్ని జిల్లాల నుండి వచ్చిన ముస్లిం నాయకులు, బీసీ నాయకులు, సర్పంచులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అడ్మిషన్లలో రికార్డు దిశగా జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్







**తెల్లాపూర్ జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్లో అడ్మిషన్ల జోరు రెండో రోజూ కొనసాగింది. పాఠశాలలో ఉన్న మెరుగైన విద్యా వాతావరణం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉత్తమ ఫలితాలు, డిజిటల్ బోధన, క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని అవకాశాలను పాఠశాలలో కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని తమ పిల్లల మెరుగైన భవిష్యత్ కోసం జడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్లో చేర్పించాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## మంచినీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 16 (తెలంగాణ వాణి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్, రాజీవ్ గృహకల్ప, ఏరో నగర్, కె.వి.ఆర్ వ్యాలీ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నీటి కొరత, క్రమరహిత సరఫరా, పైప్‌లైన్ లీకేజీలు, ట్యాంకర్ల సమస్యలను ఎండీ దృష్టికి తీసుకెళ్లిన ఆయన, రాజీవ్ గృహకల్పలో ఐదు బోర్‌వెల్‌లు ఏర్పాటు చేసి వ్యక్తిగత నీటి కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎండీ సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ నెట్‌వర్క్ బలోపేతం -- వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు

**టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**
**నిర్మల్, జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
11 కేవీ, 33 కేవీ ఫీడర్లలో ట్రిప్పింగ్‌లను సాధ్యమైనంత వరకు తగ్గించి వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయాలని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు ంగళవారం నిర్మల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎండీ మాట్లాడుతూ, అవసరమైన చోట మధ్యంతర విద్యుత్ స్తంభాల ఏర్పాటు, లైన్లలోని లోపాల సవరణ, విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్ ఉపవిభాగాల సాంకేతిక, వాణిజ్య పనితీరు సూచికలను సమీక్షించిన ఆయన, పనితీరు మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను



దృష్టిలో ఉంచుకుని హెచ్‌టీ, ఎల్‌టీ లైన్ల విస్తరణతో పాటు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల (డీటీఆర్) వైఫల్యాలను తగ్గించేందుకు అధిక లోడ్ ఉన్న ప్రాంతాల్లో స్పేసర్లు అమర్చడం, ఓవర్‌లోడ్ డీటీఆర్‌లను మార్చడం, అవసరమైన చోట మధ్యంతర స్తంభాలు ఏర్పాటు చేయడం, ప్రమాదకర ప్రాంతాల్లోని 11 కేవీ ఫీడర్లపై లైట్నింగ్ అరెస్టర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఫీల్డ్ సిబ్బంది విధుల నిర్వహణలో తప్పనిసరిగా భద్రతా పరికరాలను వినియోగించి భద్రతా ప్రమాణాలను పాటించాలని స్పష్టం చేశారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను నమోదు తేదీ నుంచి రెండు నెలల వ్యవధిలోపు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న సీఎండీ, సాంకేతిక ప్రమాణాల పాటింపు, వాణిజ్య పనితీరు మెరుగుదల, వినియోగదారుల సంతృప్తి పెంపుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ సమావేశంలో నిర్మల్ ఆపరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్), నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్ ఉపవిభాగాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## మోడీ పాలన దేశ ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చింది

**-- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జాంగీర్**
**చౌటుప్పల్, జూన్ 16(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనలో దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జాంగీర్ విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సెమినార్ లో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు కాకపోగా, నిరుద్యోగం మరింత పెరిగిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని పేర్కొన్నారు. వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరిస్తోందని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే




విధానాలను బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువలపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం వామపక్ష శక్తులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి , జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, ఎండి పాషా, రాగీరు కిష్టయ్య ,పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, ఆదిమూలం నందీశ్వర్ ,పొట్ట శ్రీనివాస్, అంతటి అశోక్, జక్కిడి దేవేందర్ రెడ్డి, చెరుకు లక్ష్మమ్మ ,కొంతం సుశీల, బొడ్డు అంజిరెడ్డి, తూర్పునూరు మల్లేశం, మోగదాల రాములు, చప్పిడి శ్రీనివాస్ రెడ్డి ,చికూరి ఈదయ్య, బొమ్మకంటి కృష్ణ ,యాట బాలరాజు, కొంతం శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చేరిక అలివేలు, ఎండి రేష్మ, ఎండి ఆసియా, నేరేడు మహేష్, త్రిగుళ్ల శ్రీను, నిలుగొండ నరేష్, చీమకొండ శ్రీరాములు, యాట ముత్యాలు ,జంగం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## హరిజన చెర్రి ప్రభుత్వ పాఠశాల భూమి ఆక్రమణ

**ప్రహరీ గోడ కూల్చిమరి భూమి కబ్జా ఆరోపణలు...**
**టేకులపల్లి, జూన్ 16 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలంలోని భవిషత్తు తరాలకు విద్యను అందిచాల్సిన ప్రభుత్వ పాఠశాల భూమి ఆక్రమణకు గురవుతు ఒడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.టేకులపల్లి మండలంలోని రాంపురం పంచాయతీ హరిజన చెర్రి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల భూమిని కొందరు భూమి తమదేనని క్రమంగా ఆక్రమించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామస్తుల కథనం ప్రకారం...మండలంలోని రాంపురం పంచాయతీ హరిజన చెర్రి ప్రాథమిక పాఠశాల దశాబ్దాలుగా విద్యా సేవలు అందిస్తూ వస్తోందని,కానీ కొందరు భూమి ప్రహరీ గోడను కూల్చివేసి కొద్దికొద్దిగా భూమిని ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజుల క్రితం భూమిని ఆక్రమించి దున్నేశారని,అడ్డుచేప్పే భూమి పాఠశాల భూమికుడా తమదేనని అంటున్నారని ఆరోపించారు.విషయం తెలుసుకున్న ఎంఈవో జగన్ మంగళవారం స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. పాఠశాల పక్కన"ఉన్న భూమి యజమానులను పిలిపించి



ఆదివారం గ్రామస్తులు,భూ యాజమానులును పూర్తి స్థాయి విచారణ నిర్వహిస్తామని తెలిపారు.రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు"జోక్యం చేసుకుని ఎప్పటినుంచో ఉన్నా పాఠశాల భూమిని రక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రాంపురం పంచాయతీ సర్పంచ్ శివకృష్ణ,మాజీ ఎంపిటిసి భూక్య సరోజినీ,పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్ పాల్గొన్నారు.





## జిల్లాలో అక్రమ చేపల చెరువుల కూల్చివేత జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, జూన్ 16 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ చేపల చెరువులను అధికారులు కూల్చివేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ కూల్చివేతల ద్వారా జిల్లావ్యాప్తంగా మొత్తం 22 అక్రమ చేపల చెరువులను తొలగిశీచారు.ఇందులో ముర్మూర్ గ్రామంలో 17, సోమన్‌పల్లి గ్రామంలో 2, పొట్యాల గ్రామంలో 2, ఎల్లంపల్లి గ్రామంలో 1 చొప్పున అక్రమ చెరువులను గుర్తించి తొలగించామని,ఈ చర్య ద్వారా గత 6 సంవత్సరాలుగా ఆక్రమణకు గురైన సుమారు 80 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కూల్చివేత ప్రక్రియలో నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మత్స్య శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూములను అనుమతి లేకుండా ఆక్రమిస్తే, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**
**హనుమకొండ:జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిది)**
ప్రజల భద్రతే లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ కు ప్రత్యేక చర్యలు చేపడుతు న్నట్లు వరంగల్ పోలీస్ కమిష నర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. తమ పరిసరాల్లో ఎవరైనా గుర్తు తెలియని లేదా అను మానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచా రం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాజీపేట రైల్వే స్టేషన్‌లో సీసీఎస్ (సీసీఎస్ ) పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనుమానితుల తనిఖీలను పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన స్వయం గా తనిఖీల్లో పాల్గొని పోలీసు ల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల నుంచి,ముఖ్యంగా ఉత్తర భారత దేశానికి చెందిన కొందరు నేరస్థులు వరంగల్ నగరానికి చేరుకుని ఇళ్ల చోరీలు,చైన్ స్నాచింగ్‌లు మరియు ఇతర ఆస్తి నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలను కలిపే ప్రధాన రైల్వే జంక్షన్లుగా వరంగల్,కాజీపేట రైల్వే స్టేషన్లు ఉండటంతో నేరస్థులు రైలు మార్గాల ద్వారా ఇక్కడికి చేరుకుని నేరాలకు పాల్పడి, అనంతరం తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లిపోతున్నా రని తెలిపారు.ఈ తరహా నేరాలను అరికట్టేందుకు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సీసీఎస్ పోలీసుల ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వీటిలో రెండు బృందాలు వరంగల్ రైల్వే స్టేషన్‌లో, మరో రెండు బృందాలు కాజీపేట రైల్వే స్టేషన్‌లో ప్రభుత్వ రైల్వే పోలీసులు (జి ఆర్ పి ),రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పి ఎఫ్) సహకారంతో విధులు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి,ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుంచి వచ్చే రైళ్లలో ప్రయాణించే అనుమా నిత వ్యక్తులను ఈ ప్రత్యేక బృందాలు గుర్తించి వారి సామగ్రితో పాటు పూర్తిస్థాయి లో



తనిఖీ చేస్తున్నాయని తెలిపారు.వారి వ్యక్తిగత వివరాలను సేకరించి, వేలిముద్రలు,ఫొటోలు తీసి,ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతతో పాటు పోలీసు శాఖ వద్ద ఉన్న ఆధునిక డేటాబేస్‌లతో సరిపోల్చి పరిశీలిస్తున్నామని వివరిం చారు.తనిఖీల సమయంలో ఎవరైనా వ్యక్తి గతంలో నేరాలకు పాల్పడినట్లు రికార్డుల్లో ఉన్నట్లయితే, పోలీసుల వద్ద ఉన్న సాంకే తిక పరికరాల ద్వారా క్షణాల్లో ఆ వివరాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అటువంటి సందర్భాల్లో వెంటనే అప్రమత్తమై సంబంధిత వ్యక్తిని అదుపు లోకి తీసుకుని తదుపరి విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని చెప్పారు.అదేవిధంగా తనిఖీల సందర్భంగా సేకరించిన అనుమానితుల వివరాలను రికార్డుల రూపంలో భద్రపరుస్తున్నా మని,నాలుగు మంది సభ్యులతో కూడిన ప్రతి ప్రత్యేక బృందం షిఫ్ట్‌ల వారీగా నిరంతరం విధులు నిర్వహి స్తూ అంతర్రాష్ట్ర నేరస్థుల కదలికలపై నిఘా ఉంచుతోం దని కమిషనర్ తెలిపారు.ఈ తనిఖీల్లో క్రైమ్ అదనపు డీసీపీ బాలస్వామి,ఏసీపీ సదయ్య,జీఆర్‌పీ డీఎస్పీ కృపాకర్,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్,కాజీపేట ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్,ఎస్ఐ అభినవ్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## బోర్ బావిని ప్రారంభించిన ఎస్ .మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 16..( తెలంగాణ వాణి)**
జగద్గిరి గుట్ట డివిజన్ పరిధి మైసమ్మ నగర్ బి బ్లాకులో దుర్గామాత గుడి వద్ద., ఎంపీ ఈటల రాజేందర్ , నాలుగు లక్షల నిధులతో ఏర్పాటు చేసిన బోరుబావి మోటార్ను ఎస్. మల్లారెడ్డి , ఇన్చార్జి అధ్యక్షులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించినారు. అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ , వారు మాట్లాడుతూ ప్రజలకు నీటి కొరత లేకుండా చేయడమే తమ దేయమని ఎంపీ సహాయ సహకారల , గుట్టలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి , జిల్లా ఉపాధ్యక్షులు గరిగ శేఖర్ ముదిరాజ్, బావిగడ్డ రవి , డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, సిద్ధిరాం రెడ్డి, బస్తీ అధ్యక్షులు బసవప్ప ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్ పాపిరెడ్డి ,ప్రమోద్ బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ రెడ్డి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**నాగిరెడ్డిపేట మండలం జూన్ 16:( తెలంగాణ వాని ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు . అంగన్వాడి విద్యార్థులకు పాఠశాల ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు . ఇది కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ ఉపసర్పంచ్ జయరాజు , పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి ,ప్రతిభ, అంగన్వాడీ టీచర్ వజ్రవ్వ , గ్రామ వార్డు సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## బంజారా తండాలో పర్యటించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్





**నాగిరెడ్డి పేట మండలం జూన్ 16:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని బంజారా తండాలో మంగళవారం రోజున ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పర్యటన చేశారు . బంజారా తండాలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని అలాగే పూరిగుడిసెలను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇండ్ల నిర్మాణం తొందరగా పూర్తిచేసి బిల్లులను పొందాలని తెలిపారు . నాణ్యతను లోపించకుండా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అలాగే గ్రామంలోని నివాసిత గృహాలను పరిశీలన చేసి వివరాలను నమోదు చేసి పిల్లల మంజూరు అయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

## 27 సారి రక్తదానం చేసిన బీఎస్పీ నేత నిషాని

**కరీంనగర్:జూన్ 16 (తెలంగాణ వాణి)**



చిగురు మామిడి మండలం ముదిమా ణిక్యం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కరీంనగర్ లోని చెల్మడ ఆనంద రావు వైద్య కళాశాల లో శస్త్ర చికిత్స కి రక్తం అవస రముండగా బహుజన్ సమా జ్ పార్టీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం వెళ్లి బి పాజిటివ్ రక్తం దానం చేశారు.ఈ రోజుతో ఆయన ఇరవై ఏడవ సారీ చేసినారు. 2006 నుండి క్రమం తప్ప కుండా ఇస్తున్నాడు.2009 లో వారి తల్లి తండ్రులు రోడ్ ప్రమాదంలో గాయపడి అధిక రక్తస్రావం జరుగి తల్లి మరణిం చింది.అప్పటి నుండి ఎవరు కూడ రక్తం లభించక మరణిం చవద్దని నిషాని రామచంద్రం క్రమం తప్పకుండా రక్తదానం చేస్తున్నారు.ఇలా క్రమం తప్ప కుండా చేయడం వలన పలు వురు ఆదర్శంగా తీసుకుంటా రని అంటున్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**విద్యార్థుల రవాణా వాహనాలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్**






**కరీంనగర్:జూన్ 16 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో పాఠశాల విద్యార్థుల రవాణా వాహనా ల భద్రతపై పోలీస్ మరియు రోడ్డు రవాణా శాఖ అధికారు లు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల రవాణాలో నిమగ్నమైన వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు మరియు మోటారు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలలో భాగంగా, ఫిట్‌నెస్ లేని 17 స్కూల్ బస్సులు మరియు 50 ఆటోలను సీజ్ చేయడం జరిగింది.అలాగే,సరైన పత్రాలు (రిజిస్ట్రేషన్,పర్మిట్, ఇన్సూరెన్స్) లేని 64 వాహ నాలపై,యూనిఫాం ధరించని 13 మంది డ్రైవర్లపై,నంబర్ ప్లేట్ లేని వాహనం మరియు ఓవర్‌లోడింగ్‌తో నడుపుతు న్న 9 వాహనాలపై చట్టపరమై న చర్యలు తీసుకున్నాము. మొత్తంగా 87 వాహనాలపై ఉల్లంఘనలు నమోదు చేశాము. ”ప్రతి చిన్నారి భద్రత మనంద రి బాధ్యత.పాఠశాల వాహనా ల డ్రైవర్లు నిబంధనలను అతిక్రమిస్తే సహించేది లేదు. వాహనాలకు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ మరియు ఇతర పత్రాలు ఉండాలి.వేగ నియంత్రణ పాటిస్తూ,మొబైల్ ఫోన్ వినియోగం లేదా మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఏసీపీలు యాదగిరిస్వామి,వెంకట స్వామి,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి కవిత,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొ న్నారు.

# కొత్తపల్లి మండలంలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

- భారీ అక్రమ ఇసుక డంప్ సీజ్
- 50కు పైగా ట్రాక్టర్ల లోడుల ఇసుక స్వాధీనం.
- అక్రమార్కులను వదిలిపెట్టేది లేదు సీపీ గౌస్ ఆలం

**కరీంనగర్ జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కరీంనగర్ జిల్లా పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా,నిల్వలపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు,టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా తీవ్రం చేశారు.ఇందులో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో పోలీసు లు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకస్మిక దాడులు నిర్వహించారు.?ఈ దాడుల్లో భాగంగా కొత్తపల్లి మండలం రాములపల్లి గ్రామ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా



నిల్వ ఉంచిన ఒక భారీ అక్రమ ఇసుక డంప్‌ను పోలీసులు కనుగొని,సీజ్ చేశారు.?స్వాధీనం చేసుకున్న వివరాలు:సీజ్ చేసిన ఈ పెద్ద ఇసుక డంప్‌లో సుమారు 50కు పైగా ట్రాక్టర్ల లోడుల అక్రమ ఇసుక నిల్వలు ఉన్నట్లు పోలీసులు గుర్తిం చారు.స్వాధీనం చేసుకున్న మొత్తం ఇసుక నిల్వలను తదుపరి చట్టపరమైన చర్యలు మరియు సమగ్ర విచారణ నిమిత్తం సంబంధిత పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. సీపీ హెచ్చరిక:ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తవ్వినా,నిల్వ ఉంచినా,రవాణా చేసినా కఠిన చర్యలు ఉంటాయని సీపీ గౌస్ ఆలం ఈ సందర్భం గా హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు మైనింగ్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

# సుభాష్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**కరీంనగర్ టౌన్:జూన్ 16 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ నగరంలోని సుభాష్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భం గా పాఠశాలలో చేపట్టిన సన్నద్ధత కార్యక్రమాలను పరిశీలించిన ఆమె,తరగతి గదులు,వంటశాల,మధ్యా హ్న భోజన వంటగది, పాఠశాల ప్రాంగణం,మంచి నీటి ట్యాంకులు,ఆట స్థలం తదితర మౌలిక సదుపాయా లను క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి గదులను సందర్శిం చిన డాక్టర్ అశ్విని తానాజీ వాకడే విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలిస్తూ రీడింగ్,రైటింగ్,అర్థమెటిక్ నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయు లకు సూచించారు. విద్యార్థు లకు చక్కటి చేతిరాత అలవాటు చేయడంతో పాటు వివిధ



సబ్జెక్టుల్లో ప్రాథమిక భావనలపై బలోపేతమైన శిక్షణ అందించాలని ఆదే శించారు.సాంఘిక శాస్త్రంలో భాగంగా రాష్ట్రాలు రాజధా నులు,ప్రధాన నదులు,భారత దేశం మరియు తెలంగాణ రాష్ట్ర పటాలను విద్యార్థుల తో గీయించి వారి అవగాహ నను పరిశీలించారు.పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు,ఇతర అవసరాలపై వివరాలను తెలియజేయాలని ప్రధానో పాధ్యాయులను ఆమె కోరారు.మధ్యాహ్న భోజన పథకం అమలు,పాఠ్యపుస్త కాల పంపిణీ,పాఠశాల సన్నద్ధత కార్యక్రమాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ,మరిన్ని మెరుగుదలల కోసం పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి,సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు ఆర్.రవీందర్,ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ అదిలాబాద్ జోన్ -1 ఇంచార్జ్ లు గా కల్లెపెల్లి రాజేందర్,పల్లె ప్రశాంత్ గౌడ్

**కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ లు గా దొడ్డె శ్రీనివాస్, బోయిని బాబు**

**కరీంనగర్:జూన్ 16 (తెలంగాణ వాణి)**
బహుజన్ సమాజ్ పార్టీ లో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడు కల్లెపెల్లి రాజేందర్ ని అదిలా బాద్ జోన్ -1 ఇంచార్జ్ గా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ప్రకటించారు. అతనితో పాటు మరొక ఇంచార్జ్ గా పల్లె ప్రశాంత్ గౌడ్ ని ప్రకటించారు.అదేవిధంగా కరీంనగర్ పార్లమెంట్ నియో జకవర్గం ఇంచార్జ్ లు గా దొడ్డె శ్రీనివాస్ బోయిని బాబు లను ప్రకటించారు.రాష్ట్ర కార్యాల యంలో జరిగిన రాష్ట్ర కార్య వర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఎస్పీ ఛీఫ్ సెక్టార్ కో ఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అతర్ సింగ్ రావు సురేష్ ఆర్యల ఆదే శాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఈ పదవి భాధ్యతలు ఇచ్చారు.అదిలాబాద్ జోన్ పరిది లో నాలుగు పార్లమెం టు స్థానాలు ఉన్నాయి ఇరవై ఎనమిది అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.రానున్న పార్లమెం ట్ ఎన్నికల్లో పార్టీ పటిష్టతకు కృషి









చేయాలని రాష్ట్ర అధ్య క్షుడు ఆదేశించారు.కల్లెపెల్లి రాజేందర్ చొప్పదండి అసెంబ్లీ రామడుగు మండలం వెలి చాల గ్రామానికి చెందిన వ్యక్తి.ఫూలే అంబేద్కర్ సిద్ధాం తాలకు ప్రభావితుడై గత 30 సంవత్సరాలుగా బీఎస్పీ లో పని చేస్తున్నారు.ఆయన సీనియారిటీ సిన్సియారిటీ నిబద్ధత ను పార్టీ పరిగణలోకి తీసుకొని ఈ బాధ్యతలు ఆయనకు ఇచ్చారు.ఒబిసి సమీకరణలో భాగంగా పల్లె ప్రశాంత్ గౌడ్ కి అవకాశం ఇచ్చారు.ఈయన గత శాసన సభ ఎన్నికల్లో హుజురాబాద్ నుండి పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు.పార్లమెంటు ఇంచార్జ్ లు గా నియమితులైన దొడ్డె శ్రీనివాస్ జమ్మికుంట మండ లం పెద్దంపెల్లి మాజీ సర్పంచ్ గా పని చేశారు.పార్టీ లో సగం పదవులు యువత కి ఇవ్వాల ని జాతీయ అధ్యక్షురాలు బెహన్ జీ ఆదేశాల ప్రకారం వీరికి ఈ పదవులు దక్కాయి. ఈ నియామకానికి సహక రించిన బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమాన్ని గడపగడపకు తీసుకెళ్లండి

: రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కీలక పాత్ర పోషించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ సంక్షేమ ఫలాలను గడపగడపకు చేర్చాల్సిన ప్రధాన బాధ్యత కళాకారులపైనే ఉందన్నారు. రవీంద్రభారతిలో ‘తెలంగాణ సాంస్కృతిక సారథి’ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సుదీర్ఘ నిరీక్షణకు తెర దించుతూ... కళాకారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తింపు కార్డులను అందజేశారు. దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా 9 వేల మంది కళాకారులకు ఐడింటీ కార్డులను అందజేస్తామని ఈ



సందర్భంగా మంత్రి చెప్పారు. కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సాంస్కృతిక సారథి కళాకారులకు కూడా ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు అందేలా చూస్తామని భరోసానిచ్చారు. దీంతో పాటు అర్హులైన కళాకారులకు కొత్తగా పింఛన్లు మంజూరు చేసే ప్రక్రియ పరిశీలనలో ఉందని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉన్న అర్హులైన కళాకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అంశం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి తెలిపారు. కళాకారుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఈ అవగాహన సదస్సులో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, సారథి ప్రతినిధులు, రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన కళాకారులు పాల్గొన్నారు.

# ఫోన్ లేకపోయినా యూరియా బుక్ చేసుకోవచ్చు..

స్మార్ట్‌ఫోన్లు లేని, చదువుకోని యాప్ వినియోగంపై అవగాహన లేని రైతుల కోసం ప్రభుత్వం టోల్-ఫ్రీ నంబర్ సౌకర్యం అందు బాటులోకి తీసుకువచ్చిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సేవ అందు బాటులో ఉంటుందని చెప్పారు. రైతులు టోల్-ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే వారి తరపున యూరియా బుకింగ్ ప్రక్రియను సిబ్బంది పూర్తి చేస్తారని వివరించారు. మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొని ఫెర్టిలైజర్ యాప్, టోల్-ఫ్రీ సేవలు, వాతావరణ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు యూరియా పంపిణీని సులభ తరం చేయడానికి ఫెర్టిలైజర్ యాప్‌ను ప్రవేశపెట్టామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రిటైల్ దుకాణాల్లో 22.67 లక్షల బస్తాలు, సహకార సంఘాల వద్ద 5.56 లక్షల బస్తాలు, మార్క్‌ఫెడ్ వద్ద 59.56 లక్షల బస్తాలు, గోడౌన్లలో 3.56 లక్షల బస్తాలు కలిపి మొత్తం 90.22 లక్షల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తానికి 4.06 లక్షల మంది రైతులు ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకున్నారని తెలిపారు. 13.22 లక్షల యూరియా బస్తాలు బుక్ చేయబడగా, వాటిలో 11.18 లక్షల బస్తాలు ఇప్పటికే కొనుగోలు అయ్యాయని, బుక్ చేసిన యూరియాలో 84.6 శాతం రైతులకు అందజేసినట్లు వివరించారు. యూరియా కొనుగోళ్లలో నిజామాబాద్ అగ్రస్థానం లో ఉందని ఈ జిల్లాలో 1,39,121 బస్తాలు, కామారెడ్డి జిల్లాలో 71,742 బస్తాలు, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 50,638 బస్తాలు, సంగారెడ్డి జిల్లాలో 34,482 బస్తాలు, ఆదిలాబాద్ జిల్లాలో 33,485 బస్తాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. డిజిటల్ యాప్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా రైతాంగం ఆదర్శంగా నిలిచిందని అభినందించారు.

**యూరియా బ్లాక్ మార్కెట్‌కు వెళ్లకుండా యాప్ తెచ్చాం..**
యూరియా అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్, పరిశ్రమలకు మళ్లింపు వంటి దుర్వినియోగాలను అరికట్టడానికే ఈ డిజిటల్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. భూమి లేని వ్యక్తులు యూరియా కొనుగోలు చేయకుండా, నిజమైన రైతులకు మాత్రమే ఎరువులు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతర్జాతీయ యుద్ధ పరిస్థితుల కారణంగా విదేశాల నుంచి సముద్ర మార్గంలో వచ్చే యూరియా సరఫరాలో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని రాష్ట్రానికి అవసరమైన కోటాను సాధిస్తున్నామని తెలిపారు. రైల్వే వ్యాగన్లు, లారీల ద్వారా జిల్లాలకు యూరియాను సకాలంలో తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.
అనంతరం ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. రైతుల సౌలభ్యం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గ్రామీణ రైతులకు మరింత చేరువయ్యేలా యాప్‌లో కొన్ని సాంకేతిక మార్పులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా యూరియా యాప్‌ను వినియోగిస్తున్న కామారెడ్డి జిల్లాకు చెందిన రైతు తిరుమల గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రైతు వడ్డే ఉమేష్, మంచిర్యాల జిల్లాకు చెందిన రైతులు శ్రీనివాస్, తిప్పని కుమార్, నిజామాబాద్ జిల్లాకు చెందిన రైతు మరియదాస్ తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకున్నారు. గతంలో యూరియా కోసం ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం యాప్ ద్వారా సులభంగా బుకింగ్ చేసుకుని అవసరమైన సమయంలో యూరియాను పొందుతున్నామని తెలిపారు.

## ఆ పనులు చేశానని నిరూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తా

**కడియం శ్రీహరి**

నా 32 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎవరికైనా పనులు ఇప్పిస్తాననో, పథకాలు ఇప్పిస్తాననో ఒక్క రూపాయి తీసుకున్నట్లు నిరూపించినా, ఇక్కడికిక్కడే నా పదవికి రాజీనామా చేసి వెళ్లిపోతానని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ చేశారు. జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి (జీ) గ్రామంలో హెల్త్ సెంటర్, సీసీ కెమెరాలు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళల స్వయం ఉపాధి కూరగాయల నమూనా షెడ్డు, సీసీ రోడ్లు, వైకుంఠ రథం, రచ్చబండ తదితర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల కోలాటాలు, డీజే పాటలతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలతో కలిసి కోలాటం ఆడి కాసేపు సందడి చేశారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నారు. అనంతరం తీగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. అలాగే తమ్మడపల్లి (జీ) గ్రామానికి చెందిన పదో తరగతి మండల టాపర్‌గా నిలిచి బాసరలో సీటు సాధించిన గాదె శ్రీజను అభినందించి రూ.10 వేల నగదు బహుమతి ప్రకటించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, కరాటేలో డాక్టరేట్ సాధించిన క్రీడాకారులను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు.



# రాజకీయ చదరంగంలో ప్రాంతీయ పార్టీలు

## అస్తిత్వ పోరాటమా? ఆత్మసమర్పణమా?

కాంగ్రెస్ నుంచి విడివడి ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు అన్నీ మళ్లీ కాంగ్రెస్‌లో విలీనం కావాలని, అప్పుడే బిజెపి వ్యతిరేక పోరాటం బలోపేతం అవుతుందని శివసేన ఎంపి సంజయ్ రౌత్ ఈ మధ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఎందుకు అన్నారో కానీ, బిజెపిని దెబ్బతీయాలంటే కాంగ్రెస్ బలోపేతం కావాలన్న ఉద్దేశ్యంతో అలా అని వుంటారు. రెండు పార్టీల వ్యవస్థ ఉండివుంటే ఇలాంటిదే జరుగుతుంది. ఇష్టమున్న పార్టీలు ఆ రెండు పార్టీల్లో చేరుతాయి. అది బిజెపి లేదా కాంగ్రెస్ కావచ్చు. కానీ భారత ప్రజాస్వామ్యంలో ప్రాంతాయ పార్టీల పాత్రను తక్కువగా అంచనావేయలేం. ఒకప్పుడు కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యంగా, నిరంకుశంగా చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలు పుట్టుకురావడం చూశాం. కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడి, దేశంలో కమ్యూనిజం అంతం కావడంతో ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు కొన్ని ప్రాంతీయ పార్టలు తమ ప్రభావం చూపుతున్నాయి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ నిరంకుశ పాలనపై ఎన్టీఆర్ తిరుగుబాటు చేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడి ఇప్పటికీ బలంగా నిలిచింది. ఇటీవల తమిళనాడులో ద్రవిడ పార్టీలపై యుద్ధం ప్రకటించిన టివికె పార్టీ ఏకంగా అధికారంలోకి వచ్చింది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు మనుగడ సాగిస్తున్నాయి. ఆయా పార్టీలు కాంగ్రెస్‌లో విలీనం అయితే జరిగేది కాంగ్రెస్ బలోపేతం మాత్రమే. కాంగ్రెస్ దేశంలో కుటుంబ పాలన సాగిస్తున్న పార్టీ. అక్కడ సోనియా, రాహుల్, ప్రియాంకల పెత్తనం తప్ప ఇతరులకు అఇకారం ఉండదు. పేరుకే ఖర్గే జాతీయ పార్టీ అధ్యక్షుడు. ఆయన మాట కూడా చెట్టుబాటు కాదు. అలాంటి పార్టీలో ప్రాంతీయ పార్టీల విలీనం కావాలన్న ఆలోచన సరికాదు. దీంతో ఎలాంటి రాజకీయ ప్రయోజనం ఉండదు. అందువల్ల సంజయ్ రౌత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం లేదు. ఇకపోతే కాంగ్రెస్ ముక్త భారత్ పిలుపునిచ్చిన మోడీ కూడా కాంగ్రెస్‌ను ఏమీ చేయలేక పోయారు. ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను కూడా బిజెపి ఏమీ చేయలేకపోతున్నది. దేశంలో ప్రజల ఆదరణ ఉన్నంత వరకు ఏ పార్టీ అయినా ఉంటుంది. బెంగాల్‌ను తీసుకుంటే ప్రాంతీయ పార్టీగా తృణమూల్ విఫలం అయ్యింది. ఒక ఆడబిడ్డ చేతిలో దేశ భద్రతకు భంగం ఏర్పడింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఓడిపోయిన కొద్దిరోజులకే చిన్నాభిన్నం అవుతోంది. ఇది స్వయంకృతంగా చూడాలి. అంతమాత్రాన కాంగ్రెస్‌లో విలీనం అయితే, భ్రష్టత్వం కాంగ్రెస్‌కు కూడా అంటుకుంటుంది. ఇకపోతే ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు బలమైన వాణిని వినిపించడం లేదు. అందుకే ఎన్‌డిఎ వైఫల్యాలపై గట్టిగా పోరాడ లేకపోతున్నాయి. అధికారమే లక్ష్యంగా అన్ని పార్టీలు రాజకీయాలు నడుపుతున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచన చేయడం లేదు. దళితుల గురించి అన్ని పార్టీలు గొప్పలు చెబుతున్నా ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ పూర్తికాలం ముఖ్యమంత్రి అయిన దాఖలాలు లేవు. బెంగాల్లో గతంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ పరిపాలించినా అవకాశం దళితులకు దక్కలేదు. తమిళనాడులో డీఎంకే అధికారం కోల్పోయినప్పటికీ మరో ప్రాంతీయ పార్టీ అధికారం చేపట్టింది. కేరళలో అధికారం కోల్పోయాక ఇప్పుడు దేశంలో కమ్యూనిస్టు పార్టీలు క్రమంగా కనుమరుగయ్యే స్థితి కనబడు తున్నది. బిహార్‌లో ఆర్జేడీది అదే పరిస్థితి. ఒడిశాలో కూడా నవీన్ పట్నాయక్ బిజూ జనతాదళ్ అదే బాటలో ఉంది. ప్రాంతీయ పార్టీలు ప్రజల్లో బలంగా లేకపోవడం స్వార్థ చింతనతో పాలన చేయడం, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోక పోవడం వంటి కారణాలతో కనుమరుగు అవుతున్నాయి. ఉమ్మడి ఎపిలో, ఇప్పుడు విభజిత ఎపిలోతెలుగుదేశం పార్టీ ఇంకా గట్టిగా నిలబడి ఉందంటే అందుకు ప్రజల మద్దతు కారణమని చెప్పాలి. వైఎస్ జగన్ ప్రాంతీయ పార్టీని ప్రజలు నమ్మి ఓటేస్తే ఆయన దానిని నిలబెట్టుకోలేక పోయారు. టిడిపి, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ కూడా ఫక్తు కుటుంబ పార్టీలుగా మారాయి. అలాగే తెలంగాణలో బిఆర్‌ఎస్ కూడా కేవలం కుటుంబ పార్టీగా మారింది. ఇలాంటి పార్టీలను ప్రజలు దీర్ఘకాలం నమ్మరని గుర్తించాలి. ఈ స్థితిలో ప్రాంతీయపార్టీలు మారాలి. సమాజంలో అన్నివర్గాల ప్రజలను కలుపుకుని పోవాలి. ప్రజల ఎజెండాను తమ లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలి. ప్రాంతీయ పార్టీలకు జాతీయ దృక్పథం ఉండాలి. ఆయా రాష్ట్రాల్లో పాలనలో భిన్నత్వం కనిపించాలి. అభివృద్ధిని ఆలంబనగా చేసుకుని ముందుకు సగాలి. లేకుంటే ఆయా పార్టీలను ప్రజలు విసిరి అవత పారేస్తారు. బెంగాల్లో అదే జరిగింది. దేశంలోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపిలకు భిన్నంగా పాలన సాగించాలి. ఆయా రాష్ట్రాలను అభివృద్ధిలో ముందు వరసలో నిలబెట్టాలి. జాతీయ పార్టీలకన్నా ప్రాంతీయ పార్టీలే నయమని నిరూపించాలి. ఈ ప్రయత్నంలో తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పాలనలో తనదైన ముద్ర వేశారు. దళితులు,గిరిజనలు, బిసిలను రాజకీయంగా ఎంచుకుని వారిని ముందుకు నడిపించారు. ఓ రకంగా ఆయన విప్లవం సాధించారనే చెప్పాలి. అలాగే ఓటు బ్యాంక్ రాజకీయాలకు పోకుండా అభివృద్ధి రాజకీయాలను చేస్తే ప్రజలు తప్పకుండా ప్రాంతీచయ పార్టీలను ఆదరిస్తూనే ఉంటారు. ఎందుకంటే కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులకు స్వేచ్ఛ ఉండదు. జాతీయ పార్టీ కనుక ఢిల్లీ ఆదేశాలను పాటించాల్సి ఉంటుంది. ఈ విషయంలో కాంగ్రెస్ ముందున్నది. చీమచిటుక్కుమన్నా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలకు చెప్పాల్సిందే. స్వతంత్ర నిర్ణయాలకు అక్కడ ఆస్కారం ఉండదు. ప్రాంతీయ పార్టీలు జాతీయ ప్రత్యామ్నాయంగా మారితేనే కాంగ్రెస్ , బిజెపిలకు కొంత చెక్ పడుతుంది.

# ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందం

- ట్రూత్ సోషల్ మీడియాలో ప్రకటించిన ట్రంప్
- ఒప్పందాన్ని స్వాగతించిన ప్రపంచ దేశాలు



**వాషింగ్టన్, జూన్ 16** పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెర పడింది. అమెరికా–ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. ఈ వారం చివర్లో దీనిపై సంతకాలు జరగనున్నాయి. 3నెలలకు పైగా సాగిన యుద్ధం ముగిసిపోవడంతో భారత్ సహా ప్రపంచదేశాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తూ.. పశ్చిమాసియాలో సుస్థిర శాంతి నెలకొనాలని ఆకాంక్షించాయి. నెలల తరబడి ఉత్కంఠ రేపిన పశ్చిమాసియా ఉద్రిక్తతలకు తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన చరిత్రాత్మక శాంతి ఒప్పందాన్ని ప్రపంచ దేశాలు ఏకగ్రీవంగా స్వాగతించాయి. ప్రాంతీయ స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అంతర్జాతీయ ఆర్థిక రంగానికి ఊరటనిచ్చేందుకు ఈ ఒప్పందం ఒక అద్భుతమైన దౌత్యపరమైన మలుపు అని ప్రపంచ దేశాల నేతలు అభివర్ణించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఈ చారిత్రాత్మక ఒప్పందానికి పాకిస్థాన్ ప్రధానంగా మధ్యవర్తిత్వం వహించగా.. ఖతార్, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు దీనిపై హర్షం వ్యక్తంచేశాయి. ఈ ఒప్పందం పూర్తయినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' వేదికగా అధికారికంగా ప్రకటించారు. 'ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! ప్రపంచ నౌకలారా, మీ ఇంజన్లు స్టార్ట్ చేయండి. ఆయిల్ ప్రవహించనివ్వండి!' అని ట్రంప్ ఉత్సాహంగా ట్వీట్ చేశారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. ఈ డీల్‌తో హర్మూజ్ జలసంధిలో ఇకపై నౌకల రవాణా నిరాటంకంగా, స్వేచ్ఛగా జరుగుతుందని ఆశిస్తున్నాం. శాంతి, ప్రాంతీయ స్థిరత్వం కోసం చేపట్టే అన్ని చర్యలకు భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తుంది. ఈ పరిణామాలను స్ఫూర్తిగా తీసుకుని ఉక్రెయిన్–రష్యా కూడా శాంతి ప్రయత్నాలు చేయాలని ఆకాంక్షిస్తున్నాం అని మంత్రిత్వ శాఖల అంతర్గత సమావేశంలో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ వెల్లడించారు. అమెరికా–ఇరాన్ మధ్య దౌత్యపరంగా చారిత్రక డీల్ జరగడం అభినందనీయం. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థ పునరుజ్జీవనానికి మార్గం సుగమం చేశాయి. పశ్చిమాసియా మరింత సురక్షితంగా ఉంటుంది. ఈ ఒప్పందాన్ని కృతనిశ్చయంతో అమలుచేయడం అత్యావశ్యకం అని జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్ అభిప్రాయపడ్డారు. ఇరాన్–అమెరికా డీల్ శుభపరిణామం. ఈ ఒప్పందాన్ని వీలైనంత వేగంగా అమల్లోకి తీసుకురావాలి. హర్మూజ్ జలసంధిని త్వరగా, భేషరతుగా తెరవాలి. ఎలాంటి ఆంక్షలు, టోల్స్ లేకుండా నౌకల రవాణాను పునరుద్ధరించాలి. అప్పుడే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలం. ఇరాన్ అణు, బాలిస్టిక్ క్షిపణులకు సంబంధించిన ఆందోళనలను కూడా ఈ డీల్ పరిష్కరించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అన్నారు. ఇరాన్–అమెరికా ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో పాటు డీల్ కోసం మధ్యవర్తిత్వం చేసిన దేశాలకు అభినందనలు. ఇప్పుడు అందరి దృష్టి ఈ ఒప్పందం అమలుపైనే ఉంది. హర్మూజ్‌ను శాశ్వతంగా తెరవడంతో పాటు నౌకల భద్రతకు సంబంధించిన సాంకేతిక అంశాల్లో మద్దతిచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. సుస్థిర శాంతికే మా ప్రథమ ప్రాధాన్యం. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండొద్దన్న మా వైఖరి ఇప్పటికీ స్థిరంగా ఉందని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తెలిపారు. ఈ ఒప్పందాన్ని యావత్ ప్రపంచం కోరుకుంది. ఈ పరిణామాలు పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వానికి మార్గం సుగమం చేస్తాయని ఆశిస్తున్నా. మరికొన్ని రోజుల్లో ఈ ఒప్పందంపై సంతకాలు జరగనున్న వేళ.. ప్రస్తుతానికి ఇరుపక్షాలు రెచ్చగొట్టే చర్యలకు దూరంగా ఉండాలని కోరుతున్నా. దీనికి మధ్యవర్తిత్వం వహించిన దేశాలకు అభినందనలు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా దౌత్య పరిష్కారాలకు మేం నిరంతరం మద్దతు ఇస్తాం తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ అభిప్రాయపడ్డారు.

# కేరళలో నిఫా వైరస్ కలకలం

- కోజికోడ్ జిల్లాలో వ్యక్తికి నిఫా నిర్ధారణ
- మెడికల్ కాలేజీ ఐసియూలో చికిత్స
- వైద్యశాఖను అప్రమత్తం చేసిన ప్రభుత్వం
- కేరళలో వైరస్ భయంతో అప్రమత్తం అయిన తమిళనాడు




**తిరువనంతపురం, జూన్ 16** దక్షిణ భారత రాష్ట్రాల్లో మరోసారి నిఫా వైరస్ భయం నెలకొంది. కేరళలోని కోజికోడ్ జిల్లాలో ఒక వ్యక్తికి నిఫా వైరస్ సోకినట్లు నిర్ధారణ కావడంతో రాష్ట్ర యంత్రాంగం అత్యవసర చర్యలు చేపట్టింది. కోజికోడ్‌లోని రమణట్టుకర మున్సిపాలిటీ పరిధికి చెందిన 43 ఏళ్ల వ్యక్తి ప్రస్తుతం కోజికోడ్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలోని ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. పూణెలిలోని జాతీయ వైరాలజీ సంస్థ నుంచి వైరస్ నిర్ధారణ నివేదిక అందిన వెంటనే కేరళ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖలను అప్రమత్తం చేసింది. వైద్య నిపుణుల సూచనల మేరకు బాధితుడికి మోనోక్లోనల్ యాంటీబాడీ చికిత్సను కూడా ప్రారంభించారు. బాధితుడితో ఇటీవల సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించేందుకు అధికారులు విస్తృత స్థాయిలో కాంటాక్ట్ ట్రేసింగ్ నిర్వహించారు. మొత్తం 87 మందిని పర్యవేక్షణ జాబితాలో చేర్చారు. వీరిలో 58 మంది ఆరోగ్య సిబ్బంది, 14 మంది కుటుంబ సభ్యులు, ఐదుగురు స్నేహితులు ఉన్నారు. అధిక ప్రమాదంలో ఉన్న వ్యక్తులను ముందస్తు జాగ్రత్తగా క్వారంటైన్‌లో ఉంచారు. అయితే, ప్రస్తుతం పర్యవేక్షణలో ఉన్న ఎవరికీ వైరస్ లక్షణాలు కనిపించలేదని, ఇప్పటివరకు సేకరించిన నమూనాల పరీక్ష ఫలితాలు నెగెటివ్‌గా వచ్చాయని కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. వైరస్ సమాజంలో విస్తరించిన సూచనలు లేవని, అందువల్ల ప్రస్తుతం కంటైన్‌మెంట్ జోన్లు ప్రకటించే అవసరం లేదని అధికారులు తెలిపారు. పరిస్థితిని సమీక్షించేందుకు జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం నిపుణుల బృందం కూడా కోజికోడ్ కు చేరుకుంది. కేరళలో నిఫా కేసు వెలుగులోకి రావడంతో పొరుగు రాష్ట్రం తమిళనాడు కూడా అప్రమత్తమైంది. కేరళతో సరిహద్దు కలిగిన నీలగిరి, కోయంబత్తూర్, తేని, కన్యాకుమారి, కడలూరు జిల్లాల్లో ఆరోగ్య శాఖలను సిద్ధంగా ఉంచింది. తాళూర్, నాడుగని, నంబియార్‌కున్ను, సోలాడి, పట్టవాయల్ తదితర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక వైద్య బృందాలను మోహరించి కేరళ నుంచి వచ్చే ప్రయాణికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారిని వైద్య శిబిరాలకు తరలించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచుతున్నారు. కేరళ నుంచి తమిళనాడులోకి వైరస్ వ్యాపించకుండా నిరోధించడానికి సరిహద్దు జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. కేరళ, కర్ణాటక రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకునే ప్రాంతాలతో పాటు పర్యాటక ప్రాంతాలైన నీలగిరి (ఊటీ), కోయంబత్తూరు జిల్లాలపై ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. తమిళనాడు పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం.. కేరళ సరిహద్దుల్లోని వాలామార్, ఉడుమలైపేట, నాడుగాని, తాళూర్, చోలాడి, పాట్టవయల్ సహా 13 కీలక అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద ఆరోగ్య శాఖ ప్రత్యేక బృందాలను మోహరించింది. చెక్‌పోస్టుల వద్ద 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేశారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులు, నిత్యం పనుల కోసం సరిహద్దులు దాటే వలస కూలీలకు థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, వాంతులు వంటి నిఫా ప్రాథమిక లక్షణాలు ఉన్నవారిని అధికారులు ప్రత్యేకంగా గుర్తిస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారిని వెంటనే ఐసోలేషన్‌కు తరలించేందుకు సరిహద్దుల్లో అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. నీలగిరి జిల్లా కలెక్టర్, ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రైవేట్ క్లినిక్‌లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జ్వరం లేదా మెదడు వాపు లక్షణాలతో వచ్చే రోగుల వివరాలను, వారి ట్రావెల్ హిస్టరీని నిరంతరం గమనించాలని, ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే స్టేట్ సర్వైలెన్స్ విభాగానికి నివేదించాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు నిఫా వైరస్ వ్యాప్తికి అనుకూల కాలంగా భావిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. గబ్బిలాలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలకు దూరంగా ఉండాలి. గబ్బిలాలు లేదా పక్షులు కొరికిన పండ్లను తినకూడదు. పెంపుడు జంతువులను తాకిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి. ప్రజలు పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు.

# సీజేపీ సభలో అనూహ్య ఘటన

**అభిజిత్ దీప్కేపై దాడి..**

**చెంపపై కొట్టిన దుండగులు**

**దుండగులను చితక్కొట్టిన కార్యకర్తలు**



**జైపూర్, జూన్ 16** నీట్, సీబీఎస్ఈ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా రాజస్థాన్ జైపూర్‌లో కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన ధర్నాలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాక్రోచ్ జనతా పార్టీ ఫౌండర్ అభిజిత్ దీప్కేపై దాడి జరిగింది. గుర్తు తెలియని దుండగులు అతడిని చెంపపై కొట్టారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సీజేపీ కార్యకర్తలు దుండగులపై ఎదురు దాడి చేశారు. తనపై దాడి చేసిన వ్యక్తిని కొట్టొద్దని దీప్కే కోరినప్పటికీ సీజేపీ కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. దుండగులను చితకబాదారు. ఈ ఘటనతో ధర్నాలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అభిజిత్‌ను అక్కడి నుంచి తరలించారు. సీజేపీ చీఫ్‌పై దాడి జరిగిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అభిజిత్ దీప్కేపై దాడిని నెటిజన్లు తీవ్రంగా ఖండిస్తున్నారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తోన్న వారిపై భౌతిక దాడులు చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభిజిత్ పై దాడి చేసిన వ్యక్తులు ఎవరనే విషయం తెలియాల్సి ఉంది. నీట్, సీబీఎస్ఈ, సీయూఈటీ, ఎస్ఎస్సీ వంటి ప్రధాన పరీక్షలలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగానే సోమవారం రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో సీజేపీ ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే హాజరై ప్రసంగించారు. అనుహ్యంగా ఈ ధర్నాలో ఆయనపై గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు

# అమెరికా మిస్సోరిలో కుప్పకూలిన విమానం

**ప్రమాదంలో 12 మంది దుర్మరణం**

**వాషింగ్టన్,జూన్ 16** అమెరికాలోని మిస్సోరీ రాష్ట్రంలో ఓ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న 12 మంది చనిపోయారు. స్కైడైవింగ్ చేసే వారిని తీసుకెళ్తుండగా బట్లర్ మెమోరియల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఈదుర్ఘటన జరిగింది. ప్లేన్ టేకాఫ్ అయిన తర్వాత రన్‌వేకు సుమారు 300 గజాల దూరంలో క్రాష్ అయింది. చనిపోయిన వారిలో 11 మంది స్కైడైవర్లు, ఒక పైలట్ ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.





# మూలాలను మరిచిపోను

పబ్బుల్లో, నైట్ పార్టీల్లో ఎంజాయ్ చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపే సెలబ్రిటీలు చాలామంది ఉన్నారు. కానీ మంగళూరు భామ శ్రీనిధి శెట్టి అలాంటి వాటికి పూర్తి వ్యతిరేకం. క్లబ్‌లు, పబ్‌ల కన్నా, దేవాలయాల సందర్శనలోనే ఎక్కువ ఆనందం ఉంటుందని, ఖాళీ టైమ్‌లో ఈషా ఫౌండేషన్‌కి వెళ్లి మెడిటేషన్ చేయడంలో ఉన్నంత ఆనందం మరెక్కడా దొరకదని శ్రీనిధి అంటున్నది. ఇంకా ఆమె మాట్లాడుతూ 'నా తల్లిదండ్రులు క్రమశిక్షణతో నన్ను పెంచారు. బాగా చదివించారు. యాక్సెంచర్ వంటి పెద్ద కంపెనీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నన్ను మోడలింగ్ సినిమాలవైపు తీసుకొచ్చింది. నేను ఈ రోజు ఎంతటి స్టార్‌ని అయినా కావచ్చు. కానీ మూలాలను మాత్రం మరిచిపోను. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సంస్కారాన్ని వదులు కోను' అంటూ చెప్పుకొచ్చింది శ్రీనిధి శెట్టి.



# కన్నీళ్లు పెట్టించే కథ

విజయ్ ఆంటోని, స్వాసిక జంటగా నటిస్తున్న చిత్రం 'వంద దేవుళ్లు'. రైతు నేపథ్య కథాంశమిది. శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రామాంజనేయులు జవ్వాజి నిర్మించారు. ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు నిహారిక కొణిదెల, త్రినాథరావు నక్కిన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. 'బిచ్చగాడు' సినిమాతో దర్శకుడు శశి తనకు కొత్త జీవితాన్నిచ్చాడని, ఆ సినిమా తరహాలోనే 'వందదేవుళ్లు' భావోద్వేగభరితంగా సాగుతుందని, ఈ కథ విని కన్నీళ్లను ఆపుకోలేకపోయానని విజయ్ ఆంటోని అన్నారు. 'బిచ్చగాడు' కంటే గొప్పగా చిత్రాన్ని తీశారని నిహారిక కొణిదెల ప్రశంసించింది. "తల్లీకొడుకుల కథ ఇది. 'బిచ్చగాడు' కథకు పూర్తి భిన్నంగా ఉంటుంది. హృదయాన్ని కదిలించే భావోద్వేగాలుంటాయి. ప్రతీ ఒక్కరికి కనెక్ట్ అవుతుంది' అని దర్శకుడు శశి తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: బాలాజీ శ్రీరామ్, నిర్మాత: రామాంజనేయులు జవ్వాజి, దర్శకత్వం: శశి.

# రవితేజ పాంచ్ పటాకా

హిట్లు, ఫ్లాపుల గురించి పట్టించుకోకుండా వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తుంటారు అగ్ర హీరో రవితేజ. ఈ క్రమంలోనే 'ధమాకా' లాంటి భారీ విజయాలు ఆయన ఖాతాలో పడుతుంటాయి. నిజానికి 'ధమాకా' తర్వాత ఆయనకు సరైన విజయం లేదు. అయినా ఆయన డైరీ మాత్రం ఎప్పుడూ ఫుల్‌గానే ఉంటుంది. ప్రస్తుతం 'ఇరుముడి' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. తండ్రీ,కూతుళ్ల అనుబంధమే ప్రధాన ఇతివృత్తంగా రూపొందుతున్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. త్వరలోనే సినిమా విడుదల కానున్నది. దీని తర్వాత దిల్ రాజు సంస్థలో ఓ సినిమా చేయబోతున్నారు రవితేజ. ఓ కొత్త దర్శకుడు ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నాడట. ఇక దర్శకుడు వివేక్ ఆత్రేయ కూడా లైన్లోనే ఉన్నాడు. వీరిద్దరి కాంబినేషన్లో కూడా సినిమా ఉంటుందని తెలుస్తున్నది. ఇక రవితేజ కోసం తమిళ దర్శకుడు హరి ఓ కథ సిద్ధం చేశారట. మాస్ అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తున్నది. దర్శకుడు మారుతీ సైతం ఇటీవలే రవితేజకు ఓ కథ వినిపించారట. మొత్తానికి రవితేజ లైనప్ మాత్రం చాలా స్ట్రాంగ్‌గానే ఉంది. అయితే.. వీటికి చెందిన అధికారిక ప్రకటనలు మాత్రం రావాల్సివుంది.



# 12 ఏండ్ల తర్వాత..

ప్రస్తుతం సినిమాలకంటే రాజకీయపరమైన కారణాలతోనే అగ్ర కథానాయిక త్రిష వార్తల్లో నిలుస్తున్నది. తమిళనాడు సీఎం విజయ్ సన్నిహితురాలిగా చలామణి అవుతూ అక్కడి రాజకీయ వర్గాల్లో కూడా ప్రత్యేకతను చాటుకుంటున్నది. ఇదిలావుండగా త్రిష నటించిన ఓ తమిళ సినిమా 12 ఏండ్ల తర్వాత విడుదలకు సిద్ధమవుతుండటం విశేషం. వివరాల్లోకి వెళితే.. అరవింద్‌స్వామితో త్రిష నటించిన 'శతురంగ వట్టై-2' 2014లో చిత్రీకరణ పూర్తిచేసుకుంది. అయితే ఆర్థిక సమస్యల కారణంగా సినిమా విడుదలకు నోచుకోలేదు. ఈ క్రైమ్ థ్రిల్లర్ మూవీకి ఆర్‌వీ నిర్మల్‌కుమార్ దర్శకుడు. హెచ్ వినోద్ కథనందించారు. త్రిష దక్షిణాదిలో అగ్ర కథానాయికగా దూసుపోతున్న రోజుల్లో చేసిన సినిమా కావడంతో ఇప్పటికీ ఆమె అభిమానులు రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం తమిళనాట త్రిషకు ఉన్న ఫాలోయింగ్ దృష్ట్యా కమర్షియల్‌గా వర్కవుట్ అవుతుందని నిర్మాతలు ధీమాతో ఉన్నారట. త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తారని సమాచారం.





# మీ అభిమానం వెలకట్టలేనిది

'మూడేళ్లయింది నేను సినిమాలు చేసి. అయినా మీ నుంచి అదే ప్రేమ. వెలకట్టలేని అభిమానం ఇది. సినిమా చాలా బాగా వచ్చింది. నిర్మాతకు ఎంత స్ట్రెస్ ఉంటుందో ఈ సినిమా ద్వారా తెలిసింది. నిద్రను కూడా దూరం చేసుకొని అంతా ఈ సినిమాకు పనిచేశారు. వారివల్లే ఈ పాత్రను సమర్థవంతంగా పోషించగలిగాను. టెక్నికల్‌గా అన్ని విధాలా సినిమా బావుంటుంది. ఇందులో అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయి. పాటలు బావుంటాయి. కచ్చితంగా ఈ బంగారం అందరికీ నచ్చుతుంది' అని అగ్ర నటి సమంత అన్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి నిర్మించిన యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం'. నందినీరెడ్డి దర్శకత్వం వహించిన ఈచిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సమంత మాట్లాడారు. డైరెక్టర్ నందినీరెడ్డి మాట్లాడుతూ 'నా లైఫ్‌లో ఇంతకష్టపడ్డ సినిమా లేదు. టీమ్ వల్లే ఇంత త్వరగా సినిమా చేయగలిగాను. ఈ నెల 19న థియేటర్లలో సమంత విశ్వరూపం చూస్తారు' అని నమ్మకంగా చెప్పారు. ఇంకా సంగీత విద్వాంసురాలు శోభారాజ్, డి.సురేశ్‌బాబు, రాజ్ నిడుమోరు, డీకే, దేవకట్టా, స్వప్నదత్, వై.రవిశంకర్, శ్రీముఖి, చిన్మయి, రాహుల్ రవీంద్రన్, శ్రీలక్ష్మిలతోపాటు చిత్రబృందమంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com